RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



పాఠకులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు విజయదశమి శుభాకాంక్షలు

సెలవు

నేడు విజయదశమి (దసరా)సందర్భంగా ఎడిషన్ కార్యాలయానికి సెలవు. కనుక రేపు (బుధవారం) పత్రిక వెలువడదు. పునఃదర్శనం గురువారం.

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:130 TUESDAY ,OCTOBER 20,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :130 మంగళవారం, అక్టోబర్ 20, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



కరెంటు కోతలతో రైతన్నకు కష్టాలు

ఎల్‌నినో ప్రభావంతో సాగు నీటికి తీవ్ర గడ్డుకాలం..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఆరుగాలం కష్టపడి పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న రైతన్నకు అప్రకటిత విద్యుత్ కోతలు తీవ్ర కష్టాలను తెచ్చిపెడుతున్నాయి. రాష్ట్రంలో వరి పంట కీలకమైన పొట్ట దశకు చేరుకున్న సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతుండటంతో సాగునీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని వ్యవసాయదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వాతావరణంలో వస్తున్న మార్పులు, మరోవైపు పెరుగుతున్న ఎండల తీవ్రత, ఇంకోవైపు విద్యుత్ సరఫరాలో నిరంతరం ఏర్పడుతున్న అనిశ్చితి గ్రామీణ ప్రాంతాల్లోని అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. వరి సాగులో పొట్ట దశ అనేది అత్యంత కీలకమైన సమయం కావడం, ఈ దశలో పొలానికి తగినంత మిగతా2లో

తెలంగాణలో నామమాత్రంగానే కొత్త ఓట్ల దరఖాస్తులు



ములుగులో అత్యల్పంగా 751 నమోదు..

తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి:తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తుల సంఖ్య నామమాత్రంగానే ఉంది. రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కొత్త ఓటర్ల నమోదు కోసం అందిన దరఖాస్తుల సంఖ్య చాలా తక్కువగా నమోదైంది. ఈ 'సర్' కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 7 వరకు ఫారం-6 ద్వారా కేవలం 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయి. అయితే ఎన్నికల సంఘం మాత్రం సుమారు 4.88 లక్షల దరఖాస్తులు అందినట్లు గతంలో మిగతా2లో



తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్..

పొదుపు బాటలో ప్రభుత్వం!

●ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్ ●ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల వాడకంపై ఆంక్షలు విధింపు ●పరిశ్రమలకు విద్యుత్ కోతలు ఉండవని స్పష్టం చేసిన సర్కార్ ●తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, కార్యాచరణ ●హైదరాబాద్‌లో అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక డ్రైవ్

తెలంగాణ పత్రిక :ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో విద్యుత్, నీటి వినియోగం గణనీయంగా పెరిగింది. మరోవైపు ఉత్పత్తి, లభ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పొదుపు చర్యలతో పాటు మిగతా2లో



రాచరిక వైభవానికి ప్రతీక..

బొబ్బిలి యుద్ధం నాటి ఆయుధాలకు పూజలు

చారిత్రక బొబ్బిలి కోటలో ఆయుధ పూజ వేడుకలు వైభవంగా జరిగాయి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: సోమవారం బొబ్బిలి కోటలోని దర్బార్ మహల్‌లో రాజవంశీయులు ఆయుధ పూజను ప్రతి సంవత్సరం లానే ఘనంగా నిర్వహించారు. తరతరాలుగా బొబ్బిలి రాజవంశ ఆచారా లు ఆచారాలు కొనసాగుతున్నాయి. బొబ్బిలి కోటలో నాటి శౌర్యానికి నీరాజనం పలికారు.రాజాధిరాజా అంటూ సేవకులు రాజావారి కోటలో కవాతు చేశారు. కత్తులు, కటార్లు, డాళ్లు, బరిసెలు, తుపాకీలు చేతపట్టుకుని కదం తొక్కారు. అదే సమయంలో వజ్ర వైడూర్యాలు పొదిగిన తలపాగా, ఆభరణాలు, రత్నాలు పొదిగిన కత్తులతో, రాజరిక దుస్తులు ధరించి మిగతా2లో



ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

●సభ్యురాలిగా మంత్రి సీతక్క ●నియామకం ●గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర సమీక్షలు.. జల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం

హైదరాబాద్, అక్టోబర్ 19: రాష్ట్రంలో కరువు, ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించి, వాటిని ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలను సిఫారసు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు మిగతా2లో

ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, ప్రభుత్వ సృష్టించిన కరవు

రైతుల కష్టాలకు ప్రభుత్వ అసమర్థతే కారణమన్న నిరంజన్ రెడ్డి

నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్



తెలంగాణ పత్రిక :తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థతే కారణమని మాజీ మంత్రి, బీఆర్ ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. మహబూబ్ మిగతా2లో

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు..



●మహేశ్ గౌడ్, పాంగులేటి, వంశీకృష్ణకు బీఆర్ఎస్ నోటీసులు ●నోటీసులు జారీ చేసిన సోమ భరత్ కుమార్ ●సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్ ●తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన ●స్పందించకపోతే పరువు నష్టం సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

తెలంగాణ పత్రిక : కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ మిగతా2లో

కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత



నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్

లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక

మేడిగడ్డను చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచన

తెలంగాణ పత్రిక :
తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు కాళేశ్వ రం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ... నవంబర్ నెలాఖరు నాటికి ప్రాణహిత నీటిని మళ్లించేందుకు వెంటనే కాఫర్‌డ్యామ్‌ను నిర్మించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కరవు పరిస్థితుల్లోనూ మిగతా2లో



50 డిగ్రీలకు చేరనున్న ఎండలు

●సూపర్ ఎల్‌నినోతో ఎండలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తుమ్మల వ్యాఖ్య ●వర్షాలు తగ్గితే భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ●గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం చర్యలు ●దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం ●భద్రాద్రి జిల్లా అమ్మగారిపల్లి వద్ద ఆనకట్టను మంత్రి పరిశీలన

కరెంటు కోతలతో రైతన్నకు కష్టాలు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఆరుగాలం కష్టపడి పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న రైతన్నకు అప్రకటిత విద్యుత్ కోతలు తీవ్ర కష్టాలను తెచ్చిపెడుతున్నాయి. రాష్ట్రంలో వరి పంట కీలకమైన పొట్ట దశకు చేరుకున్న సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతుండటంతో సాగునీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని వ్యవసాయదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వాతావరణంలో వస్తున్న మార్పులు, మరోవైపు పెరుగుతున్న ఎండల తీవ్రత, ఇంకోవైపు విద్యుత్ సరఫరాలో నిరంతరం ఏర్పడుతున్న అనిశ్చితి గ్రామీణ ప్రాంతాల్లోని అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. వరి సాగులో పొట్ట దశ అనేది అత్యంత కీలకమైన సమయం కావడం, ఈ దశలో పొలానికి తగినంత నీరు అందకపోతే పంట ఎదుగుదల దెబ్బతినడమే కాకుండా గింజ నాణ్యత తగ్గి దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని రైతు సంఘాలు ఆందోళన చెందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా బోర్ల కింద, బావుల కింద వ్యవసాయం చేసే రైతులకు విద్యుత్ సరఫరా సరిగ్గా లేకపోవడం వల్ల వేళాపాళా లేకుండా పొలాలకు నీరు పారించడం గగనకుసుమంగా మారింది. కోతలు లేకుండా పంట చేతికొచ్చే సమయానికి విద్యుత్ అంతరాయాలు ఎదురవుతుండటం వల్ల పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వస్తాయో రావోనని రైతులు వాపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో సంభవిస్తున్న ఎల్‌నినో ప్రభావ భయాలు ప్రస్తుతం తెలంగాణ వ్యవసాయ రంగాన్ని కూడా కలవరపెడుతున్నాయి. రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్న వార్తలు, భూగర్భజల మట్టాలు పడిపోవడం, జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గడం వంటి అంశాలు రైతుల్లో నీటి లభ్యతపై కొత్త అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయ రంగానికి సమయపాలనతో కూడిన నాణ్యమైన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాల్సి ఉంది. సాంకేతిక లోపాలు లేదా లైన్ల మరమ్మతుల వల్ల విద్యుత్ నిలిచిపోతే ముందస్తు సమాచారాన్ని రైతులకు అందించడంతో పాటు క్షేత్రస్థాయిలో సమన్వయాన్ని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే గుర్తించి పంట నష్టాన్ని నివారించేందుకు రైతులకు అవసరమైన శాస్త్రీయ సూచనలు, ప్రత్యామ్నాయ ప్రణాళికలు అందించడం అత్యవసరం. నిరుపేద రైతులు పంటల సాగు కోసం వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టినందున, పంట చివరి దశలో నీరు అందక పొలాలు ఎండిపోతే ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తింటారు. అందువల్ల విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అప్రకటిత కోతలకు స్వస్తి పలికి, వ్యవసాయానికి ఆటంకం లేకుండా విద్యుత్ అందించడం ద్వారా అన్నదాతల్లో ధైర్యం నింపాలని ప్రజలు, రైతు నాయకులు కోరుతున్నారు.

ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

రాష్ట్రంలో కరువు, ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించి, వాటిని ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలను సిఫారసు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం జీఓ ఆర్టీ నంబర్ 1523ను జారీ చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా మంత్రి సీతక్క అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ముందస్తు చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి సరఫరా, నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. తాగునీటి భద్రతతో పాటు జల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కీలకంగా వ్యవహరిస్తోంది. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు, పంట గుంతలు, ఊట కుంటల నిర్మాణం, నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తోంది. నీటి వనరులను సంరక్షించడం, వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భవిష్యత్తులో తాగునీటి కొరతను తగ్గించేందుకు చర్యలు చేపడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వేసవికి ముందే నీటి సమస్యలను గుర్తించి పరిష్కరించడం, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం, ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా చూడటంలో శాఖ సమన్వయంతో పనిచేస్తోంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చైర్మన్‌గా వ్యవహరించే ఈ కేబినెట్ సబ్ కమిటీలో మంత్రి సీతక్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి, సంబంధిత శాఖలకు అవసరమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు తదుపరి చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేయడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత.

తెలంగాణలో నామమాత్రంగానే కొత్త ఓట్ల దరఖాస్తులు..

తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తుల సంఖ్య నామమాత్రంగానే ఉంది. రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కొత్త ఓటర్ల నమోదు కోసం అందిన దరఖాస్తుల సంఖ్య చాలా తక్కువగా నమోదైంది. ఈ 'సర్' కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 7 వరకు ఫారం-6 ద్వారా కేవలం 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయి. అయితే ఎన్నికల సంఘం మాత్రం సుమారు 4.88 లక్షల దరఖాస్తులు అందినట్లు గతంలో ప్రకటించింది. ఇవన్నీ కేవలం అభ్యంతరాలు, ఫిర్యాదుల కాలంలో అందినవి కాకపోవడంతో పాటు, అంతకు ముందు అందిన వాటిని కూడా కలిపినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో 'సర్' సర్వేలో భాగంగా ముసాయిదా జాబితా ప్రచురించిన రోజున ఓటర్ల నమోదు పత్రాలు సమర్పించకపోవడం, చిరునామా లేకపోవడం, శాశ్వత వలస, మరణం, డూప్లికేట్ ఓట్ల కారణంగా ఏకంగా 73.39 లక్షల ఓట్లను తొలగించారు. అనేక చోట్ల అర్హులైన ఓటర్లు ఉన్నప్పటికీ, బీఎల్‌వోలు ఎలాంటి విచారణ లేకుండానే వారిని తొలగించారని రాజకీయ పార్టీలు తీవ్ర ఆరోపణలు చేశాయి. ఏఎస్?డీడీ జాబితా నుంచి పొరపాటున తమ ఓటు తొలగిస్తే, ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల అధికారులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. దీంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. కానీ, అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కేవలం 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందడం గమనార్హం. దీనికి అదనంగా ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించిన ప్రత్యేక శిబిరాల ద్వారా 36,771 దరఖాస్తులు వచ్చాయి. అంటే 'సర్' కార్యక్రమంలో భాగంగా ఏఎస్?డీడీ జాబితా ప్రకటించిన తర్వాత, అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో అందిన మొత్తం ఫారం-6 దరఖాస్తులు కేవలం 2,07,146 మాత్రమే.

ఏడాది ప్రారంభం నుంచి 10.45 లక్షల దరఖాస్తులు

ఈ సంవత్సరం ప్రారంభం నుంచి ఈ నెల 16వ తేదీ వరకు, కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6 ద్వారా మొత్తం 10,45,519 దరఖాస్తులు అందాయి. వీటిలో ఇప్పటివరకు 5,12,960 దరఖాస్తులను ఎన్నికల అధికారులు ఆమోదించి, వారి పేర్లను తుది జాబితాలో చేర్చారు. సరైన పత్రాలు లేకపోవడం వల్ల 2,23,416 దరఖాస్తులను తిరస్కరించగా, మరో 3,09,143 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. వీటిని కూడా పరిశీలించి, అర్హులైన వారి పేర్లను నవంబర్ 9న ప్రకటించబోయే 'సర్-2026' తుది జాబితాలో చేర్చనున్నారు. 'సర్' కార్యక్రమంలో భాగంగా కేవలం అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ కాలంలో కొత్త ఓటరు నమోదు కోసం అత్యధికంగా హైదరాబాద్‌లో 39,101 దరఖాస్తులు అందగా, అత్యల్పంగా ములుగు జిల్లాలో కేవలం 751 దరఖాస్తులు మాత్రమే అందడం విశేషం..

రాచరిక వైభవానికి ప్రతీక.. బొబ్బిలి యుద్ధం నాటి ఆయుధాలకు పూజలు

సోమవారం బొబ్బిలి కోటలోని దర్బార్ మహల్‌లో రాజవంశీయులు ఆయుధ పూజను ప్రతి సంవత్సరంలానే ఘనంగా నిర్వహించారు. తరతరాలుగా బొబ్బిలి రాజవంశ ఆచారాలు ఆచారాలు కొనసాగుతున్నాయి. బొబ్బిలి కోటలో నాటి శౌర్యానికి నీరాజనం పలికారు. రాజాధిరాజా అంటూ సేవకులు రాజావారి కోటలో కవాతు చేశారు. కత్తులు, కటార్లు, డాళ్లు, బరిసెలు, తుపాకీలు చేతపట్టుకుని కదం తొక్కారు. అదే సమయంలో వజ్ర వైడూర్యాలు పొదిగిన తలపాగా, ఆభరణాలు, రత్నాలు పొదిగిన కత్తులతో, రాజరిక దుస్తులు ధరించి సంప్రదాయబద్ధంగా కోట లోపల నుండి బయటకు వచ్చారు బొబ్బిలి రాజవంశీయులు. అలా వచ్చిన రాజవంశీయులకు అక్కడున్న వారంతా ఘన స్వాగతం పలికారు. ఆచార వ్యవహారాలు, మేళతాళాలతో రాజవంశీయులు హుందాగా ముందుకు నడుస్తుండగా.. సేవకులు వారిని దర్బార్ మహల్ కి తోడ్కొని వెళ్లారు. సింహాసనంపై దివంగత రంగారావు ఫోటో ఉంచి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. నేటికీ రాచరికానికి నిలువుటద్దంలా ప్రతిబింబించే ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పరిసర ప్రాంత ప్రజలు తరలివచ్చారు. విజయదశమి సందర్భంగా బొబ్బిలి కోటలో జరిగే ఆయుధ పూజ అందరినీ ఆకట్టుకుటుంది. చారిత్మాత్మక బొబ్బిలి యుద్ధం 1757లో జరిగింది. యుద్ధం జరిగి వందల సంవత్సరాలు అయినా నాటి జ్ఞాపకాలు మాత్రం నేటికీ మిగిలే ఉన్నాయి. ఆ తరువాత రోజుల్లో బొబ్బిలి వారసులు తిరిగి తమ రాజ్యాన్ని పునర్ నిర్మించుకున్నారు. అప్పటి నుండి బొబ్బిలి వారసులు నాటి యుద్ధంలో వాడిన ఆయుధాలను శౌర్య పరాక్రమాలకు చిహ్నంగా భద్రపరిచారు. వాటి కోసం దర్బార్ హల్ లో ఒక మ్యూజియంను ఏర్పాటు చేసి సందర్శకులకు అందుబాటులో ఉంచారు.

తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్.. పొదుపు బాటలో ప్రభుత్వం!

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో విద్యుత్, నీటి వినియోగం గణనీయంగా పెరిగింది. మరోవైపు ఉత్పత్తి, లభ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పొదుపు చర్యలతో పాటు ప్రత్యామ్నాయ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని ఆదేశాలు జారీ చేసింది. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ మేరకు ఉన్నతాధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. పగటి వేళల్లో అత్యవసరమైతే తప్ప ఎయిర్ కండిషనర్లను (ఏసీ) వినియోగించవద్దని, వాటిని కూడా 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్దే నిర్వహించాలని స్పష్టం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా లేనప్పటికీ, వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరాయంగా సరఫరా అందిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు ఎలాంటి విద్యుత్ కోతలు విధించడం లేదని, పారిశ్రామిక యాజమాన్యాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అన్ని థర్మల్ పవర్ స్టేషన్లలో విద్యుత్ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే తాగునీరు, విద్యుత్ కొరతను నివారించేందుకు క్షేత్రస్థాయిలో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంజయ్ జాజు సూచించారు. ఈ అంశంపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం, కేబినెట్ సబ్-కమిటీ భేటీ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

నీటి కష్టాలు.. అక్రమ మోటార్లపై ఉక్కుపాదం

స్థానిక నీటి వనరుల నుంచి వ్యవసాయానికి అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడేస్తుండటంతో, విద్యుత్ లోడ్ పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని ఇంధన శాఖ అధికారులు సమావేశంలో వివరించారు. మంజీరా, సింగూరు రిజర్వాయర్ల నుంచి నీటి లభ్యత లేకపోవడంతో, అక్కడి నుంచి అందాల్సిన 110 మిలియన్ గ్యాలన్ల నీటిని మిషన్ భగీరథ (60 వీ+ణ), కృష్ణా నది వంటి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా సర్దుబాటు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి అవసరాలకు తప్ప నిర్మాణాలకు, ఇతర పనులకు కొత్త బోర్ల తవ్వకానికి అనుమతులు మంజూరు చేయవద్దని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ స్పష్టం చేశారు. నగరంలో మున్సిపల్ నల్లా కనెక్షన్లకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడ్పుతున్న వారిపై 'హైడ్రా' సహకారంతో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత..

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నవంబర్ నెలాఖరు నాటికి ప్రాణహిత నీటిని మళ్లించేందుకు వెంటనే కాఫర్‌డ్యామ్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కరవు పరిస్థితుల్లోనూ అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. మేడిగడ్డను ఒక భూతంగా చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచించారు. తమ పార్టీ కేవలం విమర్శించడానికే పరిమితం కాలేదని, ప్రభుత్వానికి పరిష్కార మార్గాలు కూడా సూచిస్తోందని తెలిపారు. టీవీల్లో కనిపించడం కోసం కాకుండా, ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలనే ఉద్దేశంతోనే తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ సూచనలను సీరియస్‌గా తీసుకుని రైతుల ప్రయోజనాల కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, ప్రభుత్వ సృష్టించిన కరవు

తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థతే కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని పెద్దగూడెం తండాలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పర్యటించిన ఆయన, ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. ఇది ప్రకృతి వైపరీత్యం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన కరవని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో నిరంజన్ రెడ్డి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఎల్ నినో పేరు చెప్పి ముఖ్యమంత్రి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టాలను వెంటనే అంచనా వేసి, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో 70 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, పాలమూరు, కల్వకుర్తి పంపులను ప్రభుత్వం నడపడం లేదని ఆరోపించారు. విద్యుత్ సరఫరాపై ప్రభుత్వానికి కనీస అవగాహన లేకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో సుమారు 2.5 కోట్ల మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. నష్టపరిహారం అందేవరకు రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు..

కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌చార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. ఈ అంశంపై ఇప్పటికే 'వెలుగు' దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు పంపించినట్లు తెలిపింది. అదే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణతో తాజాగా ముగ్గురు కాంగ్రెస్ నేతలకు కూడా నోటీసులు జారీ చేసింది. తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఈ అంశానికి సంబంధించి చేసిన పోస్టులను వెంటనే బేషరతుగా తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేసింది. నోటీసులకు స్పందించకపోతే పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ లీగల్ సెల్ హెచ్చరించింది.

50 డిగ్రీలకు చేరనున్న ఎండలు?

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమ్మగారిపల్లి వద్ద గోదావరి ఆనకట్టను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని చెప్పారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు. వర్షాలు తగ్గి భూగర్భజలాలు పడిపోయే పరిస్థితి ఏర్పడితే వ్యవసాయంతో పాటు తాగునీటి సరఫరాపైనా ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. నీటి లభ్యత తగ్గితే విద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని తుమ్మల సూచించారు. నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి కష్టాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. గోదావరి నీటిని నిల్వ చేసే ప్రయత్నాల్లో భాగంగా దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేసే పనులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ పూజ

-జమ్మి పూజ నిర్వహించి పోలీసు అధికారులు, సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 19 అక్టోబర్



మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయుధ పూజ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ పాల్గొని ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి, పోలీసు అధికారులు, సిబ్బందికి జమ్మి ఆకులను అందజేస్తూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పోలీసు వాహనా లకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ, ఆయుధ పూజ అనేది మన సంప్రదాయాలకు ప్రతీక అని, విధి నిర్వహణలో ఉపయోగించే ఆయు ధాలు, వాహనాల పట్ల గౌరవం, బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు అంక ితభావంతో పనిచేయాలని, విధి నిర్వహణలో క్రమ శిక్షణ, అప్రమత్తత, వృత్తిపరమైన నిబద్ధతను పాటిం చాలని తెలిపారు. విజయదశమి పర్వదినం జిల్లా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సమృద్ధిని అందించాలని ఆకాంక్షించారు. పోలీసు అధికారులు, సిబ్బంది మరియు వారి కుటు ంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, డియస్పి ప్రసన్న కుమార్, సీఐ లు రాజశేఖర్ రెడ్డి, జర్జ్, కృష్ణ మూర్తి రామకృష్ణ, ఎసై లు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా దుస్తుల పంపిణీ

-సిబ్బంది సేవలు అభినందనీయం-సర్పంచ్ మేరిగ భారతమ్మ గోపాల్

కల్వకుర్తి అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బంది,వాటర్ మెన్,విద్యుత్ సిబ్బందికి దసరా పండుగను పురస్కరించుకుని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ మేరిగ భారతమ్మ గోపాల్ ఉపసర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,లు దుస్తులను కానుకగా పంపిణీ చేశారు.గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేతుల మీదుగా సిబ్బందికి దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మెరిగ భారతమ్మ గోపాల్ మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధిలో,పరిశుభ్రత పరిరక్షణలో పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని,వారు అందించే సేవలు అభినందనీయమని అన్నారు.రాత్రి,పగలు తేడా లేకుండా గ్రామంలో పారిశుధ్య పనులు,త్రాగునీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణ వంటి కార్యక్రమాల్లో సిబ్బంది కృషి చేస్తున్నారని,వారి సేవలను గుర్తించి ప్రతి పండుగకు ఇలాంటి కానుకలు అందజేయడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.దసరా పండుగను సిబ్బంది కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం సిబ్బంది సర్పంచ్ కు,పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లమ్మ,తడిసిన సుమతమ్మ,సప్పిడి గణేష్,చంద్రశేఖర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి మహేందర్, అంజి,శివకుమార్,గ్రామ పెద్దలు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

కొండాపూర్ గ్రామ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 19.



యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మం డలం పరిధిలో కొండాపూర్ గ్రామ సర్పంచ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొప్పుల వెంకటరెడ్డి లావణ్య గ్రామ ప్రజలకు బతుకమ్మ, విజయదశమి, దీపావళి పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ ఆయురారో గ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ ఆవర ణలో మహిళలకు అనువుగా ప్రత్యేకంగా మైదానాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకు నేందుకు సౌకర్యాలు కల్పించారు. గ్రామంలోని మహిళలందరూ ఐకమత్యంతో పండుగలను జరుపు కోవడం సంతోషకరమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు. విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలను నింపాలని, దీపావళి ప్రతి ఇంటా వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. గ్రామా భివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని కొప్పుల వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కొండాపూర్ గ్రామ ప్రజలతో పాటు మండల, జిల్లా ప్రజలకు ఆయన మరోసారి పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల మహేందర్ రెడ్డి వార్డు నెంబర్లు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, కొప్పుల వెంకటరెడ్డి కుటు ంబ సభ్యులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం 69వ వార్షికోత్సవ వేడుక

-జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షులు కమ్మగాని పరుశరాములు గౌడ్

పాలకుర్తి అక్టోబర్ 19(తెలంగాణ పత్రిక):



జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం 69వ వార్షికోత్సవ వేడుకలను పురస్క రించుకొని సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు కమ్మగాని పరుశరాములు గౌడ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికుల ఐక్యత, హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం కోసం సంఘం చేస్తున్న కృషిని గుర్తుచేశారు. కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు, వారి కుటుంబాల సంక్షేమానికి అవసరమైన పథకాలను సమర్థవంతం గా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం సంఘం నాయకు లు, సభ్యులు ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 69 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం కొనసాగుతున్న సంఘం ప్రస్థానం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు, రాష్ట్ర నాయకులు కమ్మగాని నాగన్న, బండి కొండయ్య, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కమ్మగాని సుధాకర్ గౌడ్, కమ్మగాని సారయ్య, కమ్మగాని సోమన్న, బండి భగవంతు, బండి మదర్, కమ్మగాని మల్లయ్య, కమ్మగాని దామోదర్, కమ్మగాని శ్రీనివాస్ గౌడ్, బీను ఉప్పలయ్య, బండి రాజయ్య, సభ్యులు, స్థానిక గౌడ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్





జగిత్యాల, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):

ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతయుతంగా తీసుకొని సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండ ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 16 ఫిర్యాదులు వినతులు అందాయని వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె. వై ప్రసాద్ ఆర్డీఓ మధుసూదన్ జిల్లా వివిధ శాఖల అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి



పాలకుర్తి అక్టోబర్ 19(తెలంగాణ పత్రిక):



పాలకుర్తి పట్టణ కేంద్రంలో వార్డు సభ్యులు కళ్యాణి సందీప్ నూతన గృహప్రవేశ వేడుకలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశ స్వినీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా నూతన గృహ యజమాను లకు శుభాకాంక్షలు తెలియజేసి, వారు తమ కుటుంబ సభ్యులతో కలి సి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

-ఆత్మకూరు సీఐ బాబూలాల్.. గ్రామాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు

ఆత్మకూరు, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా ఉత్సవాలను ప్రజలు శాంతి యుత వాతావరణంలో, సోదరభా వంతో జరుపుకోవాలని ఆత్మకూరు సీఐ బాబూలాల్ సూచించారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పలు సూచనలు చేశారు. దసరా పండుగ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పండుగ వేడుకల సమయంలో ప్రజలు సంయమనం పాటిస్తూ, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వ్యవహరించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి దసరా ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ బాబూలాల్ కోరారు.

సాయి నగర్ కాలనీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

-విజేతలకు బహుమతులు అందజేత



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 19.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ: వలిగొండ పట్టణంలోని సాయి నగర్ కాలనీలో మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా, ఉత్సాహంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి సంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మ పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో విజయం సాధించిన మహిళలకు వలిగొండ--రామన్నపేట కురుమ సంఘం అధ్యక్షుడు కూనపురి శంకర్ ప్రైజ్ మనీ, బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిని పల్లె నర్సమ్మ, ద్వితీయ బహుమతిని సామ భాగ్యలక్ష్మి, తృతీయ బహుమతిని రావుల సబిత గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేసి మహిళలను ప్రోత్సహించిన కూనపురి శంకర్‌ను కాలనీ కమిటీ సభ్యులు, మహిళలు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయి నగర్ కాలనీ ప్రజలందరికీ బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలో పండుగ వాతావరణం నెలకొనగా మహిళలు, కాలనీవాసులు వేడుకల్లో ఆనందంగా పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

దసరా ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి: సిఐ భరత్ సుమన్

-సర్కిల్ పరిధిలోని ప్రజలకు దసరా శుభాకాంక్షలు

పాలకుర్తి అక్టోబర్ 19(తెలంగాణ పత్రిక):



పాలకుర్తి సర్కిల్ లోని ప్రజలకు దసరా శుభాకాంక్షలను పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ భరత్ సుమన్ తెలియజేశారు.. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దసరా పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, ప్రజలు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, ప్రశాంత వాతావరణంలో పండుగ జరు పుకోవాలని, మద్యం సేవించరాదని, తాగుడుకు బానిసై కుటుంబాలను రోడ్డున పడేలా చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని , హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని సూచించారు.. ఒకవేళ చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో ఎవరైనా పాల్గొన్నట్లయితే, ప్రజలు మీకు తెలిసిన సమాచారం పోలీసులకు అందించండి.. అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచి, పాల్గొన్న వారికి కఠిన శిక్ష పడేలా చూస్తామన్నారు.

చింతకుంట చెరువులో బతుకమ్మ నిమజ్జనం చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణిశ్రీనివాస్



జగిత్యాల, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక): జగిత్యాల

బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించి మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్ పాల్గొన్నారు. పట్టణంలోని చింతకుంట చెరువు వద్ద నిర్వహించిన బతుకమ్మ నిమజ్జన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వాణి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిమజ్జన ఘాట్ వద్ద మున్సిపల్ అధికారులు చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించి మహిళలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదా యాలకు ప్రతీక అని ప్రకృతిని పూజిస్తూ పూలతో జరుపుకునే ఈ పండుగ మహిళల ఐక్యతకు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ వేడుకలు నిర్వహించడం సంతోష కరమని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను అందరూ సంతోషంగా ఐకమత్యంతో జరుపుకోవాలని ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే మహిళలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండ మున్సిపాలిటీ తరఫున అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొల్లరపు స్వప్నగిరిధర్, బడుగు పద్మరాజేందర్ మహిళలు పాల్గొన్నారు.

మంగేళలో దుర్గాభవాని అమ్మవారిని దర్శించుకున్న

-బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్



బీరుపూర్, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం మంగేళ గ్రామంలో దుర్గాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గాభవాని అమ్మవారిని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ తన కుటుంబ సభ్యులతో నతీమణి దివ్య కుమార్తె అద్వైత తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని ఐక్యతను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాభవాని సేవా సమితి సభ్యులు అమ్మవారి ధీక్షపరులు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

కోర్కిశాల గ్రామంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

-విజేతలకు బహుమతులు అందజేత

తెలంగాణ పత్రిక: మొగుళ్ళపల్లి మండలం అక్టోబర్ 19



మొగుళ్ళపల్లి మండలం లోని కోర్కిశాల గ్రామ మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా, ఉత్సాహంగా నిర్వహించుకున్నారు .తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి సంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మ పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో విజయం సాధించిన వారికి కోర్కిశాల గ్రామ సర్పంచ్ అల్లే విజయ-సాంబయ్య గార్ల ఆధ్వర్యంలో ప్రైజ్ గా చీరలు అందజేశారు. ప్రథమ బహుమతి లింగంపల్లి సునీత, ద్వితీయ బహుమతి ఇప్పకాయల అరుణ , తృతీయ బహుమతిని రేణుకుంట్ల సరోజన గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేసి మహిళలను ప్రోత్సహించిన కోర్కిశాల గ్రామ పాలక వర్గం ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బోయిని కవిత -అనిల్ కుమార్, బండారి ఓదెలు, కమలాపురం విజేందర్, నాగలగాని రాజుకుమార్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొని,మహిళలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ



సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు దోహద పడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కోర్కిశాల గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా మహిళలు,గ్రామ ప్రజలు వేడుకల్లో ఆనందంగా పాల్గొన్నారు.

జిల్లా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 19 అక్టోబర్



రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకలుగా నిలిచే బతుకమ్మ, విజయదశమి (దసరా) పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, మహిళలు, యువతులు, బాలికలు తొమ్మిది రోజుల పాటు సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించుకోవడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, సామూహిక ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విజయదశమి పర్వదినం జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రతి ఒక్కరిలో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు మరిన్ని విజయాలు సాధించేందుకు దోహదపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ బతుకమ్మ, విజయదశమి పండుగలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ సందర్భంగా సూచించారు.

రాజకీయాలకు అతీతంగా కురుమల ఐక్యత చాటిన సన్మాన సభ

-వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని తీర్మానం

ఆత్మకూరు, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో దసరా నవరాత్రుల సందర్భంగా కురుమ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగులు, వ్యాపారులు, గొర్రెల కాపరులు, మహిళలు, యువతతో పాటు వివిధ రంగాలకు చెందిన వందలాది మంది సమక్షంలో పెంచికలపేట పీఏసీఎస్ చైర్మన్ ఎగితే లింగన్న కురుమను ఘనంగా సన్మానించారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన ఈ కార్యక్రమం కురుమ సామాజిక వర్గ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ చిట్టే రవి కురుమ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగరాజు కురుమతో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులను సత్కరించారు. కురుమ సామాజిక వర్గ నాయకులకు రాజకీయ అవకాశాలు కల్పించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.


దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని తీర్మానం

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య కురుమ త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలిచేలా వరంగల్ విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. కురుమ సామాజిక వర్గం విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు పేద కుటుంబాలకు అండగా నిలవాలని, యువతకు ఉన్నత అవకాశాలు కల్పించాలని నాయకులు పిలుపునిచ్చారు. హనుమకొండ కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల భరత్ కుమార్ కురుమ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కురుమ ఇంటలెక్చువల్ ఫోరం నాయకుడు కంచి ప్రభాకర్ కురుమ, దూడల మల్లన్న దేవాలయ చైర్మన్ బెల్లం బాలరాజు కురుమ, పీఆర్‌టీయూ అసోసియేట్ అధ్యక్షుడు మంగ రాజన్న కురుమ, రాజా యూత్ సభ్యులు, కురుమ సంఘం నాయకులు, ఉద్యోగులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మహా దీపారాధన మహోత్సవం

-శ్రీ శాంభవి దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 19.



పోతంగల్ మండల పరిధిలోని కల్లూరులో శ్రీ శాంభవి దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా దీపారాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రత్యేక పూజలు చేశారు. 120 మంది మహిళా మణులతో మహా కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, దీపారాధన కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో, దీపకాంతులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో శ్రీ శాంభవి దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

-పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 18,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి 21 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో అందిన దరఖాస్తుల పరిష్కార పురోగతిని, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి, దరఖాస్తుదారులకు తగిన న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, సీఈఓ చందర్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ.. రూ.174.325 కోట్ల నిధులు మంజూరు!

-కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో 54 రహదారి పనులకు పరిపాలనా అనుమతులు

-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృషితో గ్రామీణ రహదారుల అభివృద్ధికి నిధులు

సూర్యాపేట జిల్లా । అక్టోబర్ 19 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్





సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో గ్రామీణ రహదారుల అభివృద్ధికి మహర్దశ పట్టనుంది. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేక చొరవతో రెండు నియోజకవర్గాల్లో పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.174.325 కోట్ల నిధులు మంజూరు చేసింది. మొత్తం 13 మండలాల్లో 54 రహదారి పనుల ద్వారా 156.95 కిలోమీటర్ల మేర రహదారులను అభివృద్ధి చేయనున్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సీఆర్ఆర్ పథకం కింద ఈ పనులను చేపట్టేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానకిశోర్ జీవో నంబర్లు 558, 559 జారీ చేశారు.

కోదాడకు రూ.30 కోట్లు.. హుజూర్‌నగర్‌కు రూ.144.325 కోట్లు

కోదాడ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తొమ్మిది రహదారి పనులకు రూ.30 కోట్లు మంజూరయ్యాయి. మొత్తం 25.40 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో 45 రహదారి పనులకు రూ.144.325 కోట్లు కేటాయించారు. ఈ నియోజకవర్గంలో 131.55 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించనున్నారు.

కోదాడ నియోజకవర్గంలో మంజూరైన పనులు

అనంతగిరి మండలంలో మీట్యా తండా నుంచి వసంతాపురం సీఏడీ రోడ్డు వరకు 1.10 కిలోమీటర్లకు రూ.1.30 కోట్లు, పాలారం నుంచి పాలేరు వాగు వరకు 1.30 కిలోమీటర్ల రహదారికి రూ.1.50 కోట్లు మంజూరయ్యాయి. చిలుకూరు మండలంలో శివాజీ ఫీల్డ్స్ నుంచి హుజూర్‌నగర్ ఆర్‌అండ్‌బీ రోడ్డు మీదుగా హనుమాన్ ఆలయం, జానకీనగర్ తండా వరకు రెండు కిలోమీటర్లకు రూ.2.30 కోట్లు, చిలుకూరు నుంచి ఆర్లగూడెం వరకు 3.90 కిలోమీటర్ల రహదారికి రూ.4.80 కోట్లు కేటాయించారు. కోదాడ మండలంలో కూచిపూడి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కాపుగల్లు మీదుగా మాతంగమ్మ చెరువు వరకు కిలోమీటరు రహదారి అభివృద్ధికి రూ.1.30 కోట్లు మంజూరయ్యాయి. మునగాల మండలంలో కలకోవ నుంచి నారాయణగూడెం వరకు మూడు కిలోమీటర్ల రహదారికి రూ.3.45 కోట్లు, మోతె మండలంలో నామవరం నుంచి తిమ్మాపురం వరకు ఐదు కిలోమీటర్ల రహదారికి రూ.5.75 కోట్లు కేటాయించారు. నడిగూడెం మండలంలో వల్లాపురం నుంచి శ్రీరంగాపురం వరకు 3.90 కిలోమీటర్లకు రూ.4.80 కోట్లు, సిరిపురం--వల్లాపురం బీటీ రోడ్డు నుంచి శ్రీరంగాపురం వరకు 4.20 కిలోమీటర్ల రహదారికి రూ.4.80 కోట్లు మంజూరయ్యాయి.

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి

చింతలపాలెం మండలంలో శోభనాద్రిగూడెం ఆర్‌అండ్‌బీ సెంటర్ నుంచి అడ్లూరు--పీక్లానాయక్ తండా రోడ్డు మీదుగా పాత పీక్లానాయక్ తండా వరకు 2.50 కిలోమీటర్లకు రూ.2.65 కోట్లు, చింతలపాలెం నుంచి చింత్రియాల ఆర్‌అండ్‌బీ రోడ్డు మీదుగా కొత్తగూడెం తండా వరకు 0.35 కిలోమీటర్లకు రూ.38 లక్షలు కేటాయించారు. హుజూర్‌నగర్ మండలంలో బూరుగడ్డ నుంచి హుజూర్‌నగర్ వరకు నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.4.20 కోట్లు, బూరుగడ్డ నుంచి కొత్త మంగాపురం మీదుగా గౌండ్లగడ్డ వరకు 4.50 కిలోమీటర్ల మెటల్ రోడ్డుకు రూ.3.225 కోట్లు, బూరుగడ్డ నక్కగండి నుంచి బేతవోలు వరకు ఐదు కిలోమీటర్లకు రూ.5.30 కోట్లు, మర్రిగూడెం నుంచి బూరుగడ్డ వరకు 1.50 కిలోమీటర్లకు రూ.1.60 కోట్లు మంజూరయ్యాయి. మఠంపల్లి మండలంలో హనుమంతులగూడెం నుంచి చెన్నాయిపాలెం వరకు నాలుగు కిలోమీటర్లకు రూ.5.20 కోట్లు, యాతవాకిళ్ల నుంచి అల్లీపురం వరకు ఐదు కిలోమీటర్లకు రూ.5.20 కోట్లు, పెదవీడు--అవిరేనికుంట తండా రోడ్డు నుంచి లాలితండా రోడ్డు వరకు కిలోమీటరుకు రూ.1.10 కోట్లు, మంచ్యాతండా నుంచి దుబ్బలగట్టు వరకు రెండు కిలోమీటర్లకు రూ.2.10 కోట్లు కేటాయించారు. చెన్నాయిపాలెం బ్రిడ్జి నుంచి వాగొడ్డు తండా వరకు మూడు కిలోమీటర్లకు రూ.3.30 కోట్లు, మంచ్యాతండా నుంచి లిఫ్ట్ రోడ్డు వరకు మూడు కిలోమీటర్లకు రూ.3.20 కోట్లు, చెన్నాయిపాలెం నుంచి గుండ్లపాడు వరకు నాలుగు కిలోమీటర్లకు రూ.4.30 కోట్లు మంజూరయ్యాయి. కాల్వపల్లి తండా నుంచి ఆర్ఏ మైసమ్మ దేవాలయం వరకు 4.50 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.4.65 కోట్లు, కాల్వపల్లి తండా నుంచి పెదవీడు వరకు మూడు కిలోమీటర్లకు రూ.3.10 కోట్లు, బక్కలచ్చు తండా నుంచి వ్యవసాయ భూముల వరకు రెండు కిలోమీటర్లకు రూ.2.10 కోట్లు, యాతవాకిళ్ల నుంచి చెన్నాయిపాలెం వరకు నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.4.20 కోట్లు కేటాయించారు. మేళ్లచెరువు మండలంలో మేళ్లచెరువు రోడ్డు నుంచి ఎర్రగట్టు తండా మీదుగా ఎర్రగట్టు వరకు ఆరు కిలోమీటర్లకు రూ.6.20 కోట్లు, రామాపురం నుంచి కోదాడ--రేవూరు పీడబ్ల్యూడీ రోడ్డు మీదుగా యతిరాజాపురం తండా వరకు 3.90 కిలోమీటర్లకు రూ.4.10 కోట్లు మంజూరయ్యాయి. కోదాడ--రేవూరు పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి మంగలికుంట తండా మీదుగా యతిరాజాపురం తండా వరకు 3.50 కిలోమీటర్లకు రూ.3.70 కోట్లు, వేపలమాధారం నుంచి మఠంపల్లి రోడ్డు వరకు ఏడు కిలోమీటర్లకు రూ.8.50 కోట్లు కేటాయించారు. నేరేడుచర్ల మండలంలో దిర్శించర్ల నుంచి ఎల్‌బీ నగర్ వరకు నాలుగు కిలోమీటర్లకు రూ.4.20 కోట్లు, మేడారం నుంచి అన్నారం వరకు నాలుగు కిలోమీటర్లకు రూ.4.60 కోట్లు, మేడారం నుంచి దాచారం వరకు 1.50 కిలోమీటర్లకు రూ.1.70 కోట్లు, లాల్ లక్ష్మీపురం నుంచి పెంచికలదిన్నె వరకు 2.90 కిలోమీటర్లకు రూ.3 కోట్లు మంజూరయ్యాయి. ఎల్లారం నుంచి దాచారం వరకు 3.50 కిలోమీటర్లకు రూ.3.60 కోట్లు, హుజూర్‌నగర్ ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి నర్సయ్యగూడెం వరకు రెండు కిలోమీటర్లకు రూ.2.20 కోట్లు, పెంచికలదిన్నె నుంచి ఫతేపురం వరకు 0.60 కిలోమీటర్లకు రూ.70 లక్షలు కేటాయించారు. పెంచికలదిన్నె గుడి నుంచి సోమారం వరకు 2.50 కిలోమీటర్లకు రూ.2.60 కోట్లు, సోమారం నుంచి ఉట్లపల్లి వరకు రెండు కిలోమీటర్లకు రూ.2.70 కోట్లు, సోమారం నుంచి తక్కెళ్లపాడు వరకు నాలుగు కిలోమీటర్లకు రూ.4.80 కోట్లు, కల్లూరు నుంచి సోమారం వరకు రెండు కిలోమీటర్లకు రూ.2.20 కోట్లు, పాత ఫతేపురం రోడ్డు నుంచి చిల్లేపల్లి మేజర్ వరకు 0.60 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.65 లక్షలు మంజూరయ్యాయి. గరిడేపల్లి మండలంలో తాళ్లమల్కాపురం నుంచి జెర్రిపోతులగూడెం వరకు నాలుగు కిలోమీటర్లకు రూ.4.80 కోట్లు, ముత్యాలనగర్ నుంచి కాచవారిగూడెం మీదుగా హుజూర్‌నగర్ బైపాస్ వరకు 3.80 కిలోమీటర్లకు రూ.4 కోట్లు, కట్టవారిగూడెం నుంచి జెర్రిపోతులగూడెం వరకు 1.50 కిలోమీటర్లకు రూ.1.55 కోట్లు కేటాయించారు. సర్వారం నుంచి కీతవారిగూడెం వరకు 3.50 కిలోమీటర్లకు రూ.4.25 కోట్లు, సర్వారం ఎస్సీ కాలనీ నుంచి రాజుల కాలువ వరకు కిలోమీటరుకు రూ.1.10 కోట్లు, సర్వారం నుంచి తేకులవాగు వరకు 2.50 కిలోమీటర్లకు రూ.3.10 కోట్లు మంజూరయ్యాయి. సర్వారం నుంచి లింగగిరి రోడ్డు మీదుగా జిల్లెలగడ్డ వరకు కిలోమీటరుకు రూ.1.15 కోట్లు, కొండాయి గూడెం నుంచి పర్రెడ్డిగూడెం వరకు రెండు కిలోమీటర్లకు రూ.2.40 కోట్లు, పర్రెడ్డిగూడెం సంఘ బంధం బిల్డింగ్ నుంచి సీతారాంపురం వరకు రెండు కిలోమీటర్లకు రూ.2.40 కోట్లు కేటాయించారు. పాలకీడు మండలంలో నర్లింగులగూడెం నుంచి లిఫ్ట్ వరకు 1.80 కిలోమీటర్లకు రూ.2.30 కోట్లు, మీగడంపహాడ్ తండా నుంచి మంచ్యాతండా లిఫ్ట్ వరకు 1.50 కిలోమీటర్లకు రూ.1.70 కోట్లు, రాఘవాపురం నుంచి చెన్నాయిపాలెం ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు 3.60 కిలోమీటర్లకు రూ.4.32 కోట్లు మంజూరయ్యాయి.

పల్లెలకు మెరుగైన రవాణా సౌకర్యాలు


ఈ రహదారుల నిర్మాణ పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుఎడనున్నాయి. ముఖ్యంగా గిరిజన తండాలు, మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రాలకు రాకపోకలు సులభతరం కానున్నాయి. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, గర్భిణులు, రోగులు అత్యవసర వైద్య సేవలు పొందేందుకు ఈ రహదారులు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృషితో మంజూరైన ఈ నిధులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడనున్నాయి. ప్రతిపాదిత రహదారుల నిర్మాణం పూర్తయితే కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని పల్లెలు ప్రధాన రహదారులతో మరింత మెరుగ్గా అనుసంధానమై ప్రజల ప్రయాణ కష్టాలు తగ్గే అవకాశం ఉంది.

రామాపురంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

-అర్హులైన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి: బీఆర్ఎస్ నాయకుల పిలుపు

సూర్యాపేట, అక్టోబర్ 19 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్

చిలుకూరు మండలంలోని రామాపురం గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అక్కినేపల్లి జానకిరామాచారి, భట్టు శివాజీ మాట్లాడుతూ.. రామాపురం గ్రామంలోని ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నిగిడాల వీరయ్య, తీరిపిశెట్టి, కిరణ్, కట్టేకోలా వెంకన్న, పుల్లారావు, గన్నా కోటి, రేమిడాల శ్రీహరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి ఈ.వి వేణుగోపాల్



మల్యాల, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఈ.వి వేణుగోపాల్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు న్యాయమూర్తికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు శేషవస్త్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పరిశీలకులు లక్ష్మారెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు చిరంజీవస్వామి ఉప ప్రధాన అర్చకులు రామచంద్రప్రసాద్ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

బీట్ బజార్ జమ్మిచెట్టు బతుకమ్మ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణిశ్రీనివాస్



జగిత్యాల, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని స్థానిక బీట్ బజార్ జమ్మి చెట్టు వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చాటి చెప్పారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

జగిత్యాల జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):

విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ అని ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. దృఢమైన సంకల్పం పట్టుదలతో ముందుకు సాగితే విజయం తప్పక సిద్ధిస్తు ందనే స్ఫూర్తిని ఈ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు. దుర్గా దేవి ఆశీస్సులతో జిల్లా ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సిరి సంపదలతో జీవించాలని చేపట్టిన ప్రతి కార్యంలో విజయం సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు సానుకూలత విజయాలను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

-జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి



జగిత్యాల, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ వాహన పూజలు నిర్వహించి విజయ దశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్ముడు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయ దశమి పర్వదినోత్సవం అందరికి సుఖసంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమాలలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్ డిఎస్పీలు పురుషోత్తంరెడ్డి రవి కుమార్ ఇన్స్పెక్టర్లు వేణు ఆరిఫ్ అలీఖాన్ కరుణాకర్ శ్రీనివాస్ శ్రీధర్ ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ పెంపునకు తక్షణ చర్యలు చేపట్టాలి

-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-మూడు జిల్లాల తాగునీటి అవసరాల కోసం నీటిని పొదుపుగా వినియోగించాలి.

-సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులు నవంబర్ నుంచి ప్రారంభించేలా సన్నద్ధం కావాలి.

-నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలి రైతులు నష్టపోవద్దు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 19

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, అమ్మగారిపల్లి గ్రామ పరిధిలోని దుమ్ముగూడెం ఆనకట్ట ను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమ వారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. రానున్న వేసవిలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆనకట్ట వద్ద నీటి నిల్వను పెంచేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలను అధికారులతో సమీక్షించారు. అందు బాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టా లని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ

దుమ్ముగూడెం ఆనకట్ట పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 0.8 టీఎంసీలు కాగా, ప్రస్తుతం సుమారు 0.5 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. గోదావరి నదిలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుకూలమైన పరిస్థితులు పరిమిత ంగా ఉన్న నేపథ్యంలో, అందుబాటులో ఉన్న నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకోవడం అత్యంత ముఖ్య మన్నారు. దుమ్ముగూడెం ఆనకట్ట నుంచి మూడు జిల్లాలకు తాగునీరు అందించాల్సి ఉన్నందున, రాను న్న నెలల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులకు కారణమవుతున్న సూపర్ ఎల్‌నినో భూతం ప్రభావంతో రానున్న కాలంలో తీవ్రంగా ఉండే అవకాశం ఉందని మంత్రి తెలిపారు . పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, దక్షిణ భారతదేశంలో వర్ష పాతంపై కూడా ప్రభావం పడుతుంది అని తెలిపారు. ఇప్పటికే ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపో వడంతో రానున్న వేసవిలో నీటి లభ్యతపై ఆందోళన నెలకొందన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచు కుని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ జలవ నరులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రానున్న వేసవిలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని, దీంతో విద్యుత్ వినియోగం, డిమాండ్ కూడా పెరిగి విద్యుత్ కొరత ఏర్పడే పరిస్థితులు తలెత్తవచ్చని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని





అన్నారు . రానున్న వేసవిలో విద్యుత్ కొరత తలెత్త కుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, వాతా వరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని నీరు, విద్యుత్ వనరుల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద సుమారు ఒక మీటరు ఎత్తు వరకు ఇసుక బస్తాలను ఏర్పాటు చేసి నీటిని నిల్వ చేసుకునే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి, నీటిపా రుదల శాఖ మంత్రి సూచించినట్లు తెలిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులు వెంటనే పనులు ప్రారంభించాలని, విజయదశమి పండుగ రోజైనా పనులకు ఆటంకం కలగకుండా అవసరమైన ఏర్పా ట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఇసుక బస్తాల ఏర్పా టు ద్వారా సాధ్యమైనంత ఎక్కువ నీటిని నిల్వ చేసుకు నేలా ఇంజినీరింగ్ అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నీటి ప్రవాహం తగ్గకముందే పనులు పూర్తి చేసి నీటిని నిల్వ చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ చర్యల ద్వారా ఒక టీఎ ంసీ కంటే ఎక్కువ నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటే, రానున్న నెలల్లో మరింత కాలం తాగునీటి అవసరాలను తీర్చవచ్చని తెలిపారు. ఆనకట్ట వద్ద నీటి నిల్వ పెంపు చర్యలతో పాటు నీటి వినియోగాన్ని కూడా నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి అధికా రులకు సూచించారు. సమీపంలోని ప్రైవేటు జలవి ద్యుత్ కేంద్రానికి నీటి వినియోగం విషయంలో తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆనకట్టలో తగినంత నీటి నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. తాగునీటి అవసరాలకు సరిపడా నీరు నిల్వ ఉన్నప్పుడు, అదనంగా ప్రవహి ంచే మిగులు నీటిని మాత్రమే ఇతర అవసరాలకు వినియోగించేలా సంబంధిత అధికారులు సమన్వ యంతో వ్యవహరించాలని ఆదేశించారు. తాగునీటి అవసరాలకు సరిపడా నీరు అందుబాటులో లేని పరిస్థితుల్లో ఇతర అవసరాలకు నీటి వినియోగాన్ని నియంత్రించాలని స్పష్టం చేశారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణంపై మంత్రి మాట్లాడుతూ, వివిధ అనుమతులు, న్యాయపరమైన అడ్డంకుల కారణంగా గత ఐదేళ్లుగా ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రాజెక్టుకు అవసరమైన అనుమతుల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోందని అన్నారు . ఇటీవల సుప్రీంకోర్టు ద్వారా సంబంధిత న్యాయపరమైన అంశాల్లో పురోగతి సాధించామని, ప్రాజెక్టు నిర్మాణా నికి అవసరమైన అనుమతులు ఈ నెలలో లభించేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. సీత మ్మసాగర్ ప్రాజెక్టుకు అనుమతులు లభించిన వెంటనే పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన యంత్రాలు, సామగ్రి, సిబ్బ ంది, ఇతర వనరుల సమీకరణపై ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత నిర్మాణ సంస్థకు సూచించారు. నవంబర్ నుంచి ప్రాజెక్టు పనులు ప్రారంభించేలా జిల్లా యంత్రాంగం, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రాజెక్టు పనుల ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లను ముందు గానే పూర్తి చేసుకోవడం ద్వారా అనుమతులు వచ్చిన వెంటనే పనులు చేపట్టేందుకు వీలవుతుందని అన్నా రు .రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల సాగుపై నిర్ణయాలు తీసుకో వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. పంటల సాగుకు ఎకరానికి లక్ష నుంచి రెండు, మూడు లక్షల రూపా యల వరకు పెట్టుబడి అవసరమవుతున్న నేపథ్య ంలో, పంట చేతికొచ్చే సమయంలో నీరు, విద్యుత్, భూగర్భ జలాల కొరత ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల సాగు కు ముందే నీటి లభ్యత, విద్యుత్ సరఫరా, భూగర్భ జలాల పరిస్థితులను అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ వ్యవధి లో దిగుబడి, ఆదాయం వచ్చే కూరగాయలు, పప్పు దినుసులు వంటి పంటలను అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా సాగు చేయాలని మంత్రి సూచించారు. ఒకటి లేదా రెండు తడులతో పంట చేతికి వచ్చే అవకాశాలను పరిశీలించాలని, అధిక నీరు అవసరమయ్యే పంటల సాగు విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. నీటి లభ్యతపై స్పష్టత లేకుండా అధిక పెట్టుబడులతో పంటలు సాగుచేసి నష్టపోవడం కంటే, అందుబా టులో ఉన్న వనరులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం మంచిదని అన్నారు . వ్యవసా య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగా హన కల్పించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై సూచనలు అందించాలని ఆదేశిం చారు .ప్రజలు కూడా తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా కాపాడుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ పెంపు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు,సంబంధిత శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆశీస్సులతో జగిత్యాల నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలో శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివిధ దుర్గా మాత మండపాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో జగిత్యాల నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గం పాడి పంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని రైతులకు మంచి దిగుబడులు లభించాలని కోరారు. ప్రస్తుతం కొనసా గుతున్న ఎల్లినో ప్రభావం త్వరగా తొలగిపోయి సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని రైతులు సంతోషంగా ఉండాలని దుర్గామాతను ప్రార్థించినట్లు తెలిపారు. దుర్గామాత కృపతో జగిత్యాల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది మరింత సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ శాఖలో 8 ఉద్యోగాలు

జగిత్యాల, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా జాతీయ ఆయుష్ మిషన్ పరిధిలోని జిల్లాలో 8 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు ఫార్మసిస్ట్ సైకలాజికల్ కౌన్సిలర్ యోగా ప్రొఫెషనల్ మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులు ఉన్నాయి. అక్టోబర్ 22 నుండి 27వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. పూర్తి వివరాలకు యిస్త్రీఖిశ్రీ.వశ్రీఖిఅస్ఖిఖి.స్త్రశేజ.అఅ వెబ్ సైట్ ను సందర్శించాలని సూచించారు. ఆయుష్ డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ జగిత్యాల జిల్లా.

వైకుంఠ రథాన్ని తన గ్రామానికి సొంతం నిధుల ద్వారా అంకితం చేసిన మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ



కల్వకుర్తి అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ సొంత నిధులతో వైకుంఠ రథాన్ని తలకొండపల్లి గ్రామానికి అంకితం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంభించి గ్రామానికి అంకితం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికేల శేఖర్ యాదవ్ ఉప సర్పంచ్ కోటీశ్వర్ వివిధ పార్టీల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

దుర్గామాతకు పూజలు

-ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి: బాలా సాహెబ్ పాటిల్ రావంగాకర్



తానూర్: 19అక్టోబర్(తెలంగాణ పత్రిక)

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీ లోనిఇంక్విలాబ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత ను బోకర్ తాలూకా ప్రముఖ నాయకుడు బాల సాహెబ్ పాటిల్ రావంగాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు దేవి శరన్న రాత్రికి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు ఈ పండుగ ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతోపాటు భక్తి ఐక్యత సంస్కృతిక సంప్రదాయాలకు ప్రత్యేకగా నిలుస్తుందని పేర్కొన్నారు దుర్గామాత ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

ఘనంగా కల్లుగీత కార్మిక సంఘం 69వ వార్షికోత్సవాలు

-ఏల్గూరి గోవిందు అధ్యక్షతన

-సూర్యాపేట జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరణ జరిగింది

తెలంగాణపత్రిక, సూర్యాపేట,19 అక్టోబర్

జెండా ఆవిష్కరణ కు ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. ఖ+ఖూ 69 వ వార్షికోత్సవాలు సంఘం నిర్మాత బొమ్మగాని ధర్మబి .క్షం పుట్టిన నేల సూర్యాపేట గడ్డమీద వార్షికోత్సవ సభలు జరుపుకోవడం అంటే ఆయన ఆశయం ముందుకు తీసుకెళ్లటం అని అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం కల్లుగీత కార్మికుల కొరకు సారధిగా రథసారథి గా మొదటినుండి సమరశీల పోరాటశీ చేస్తుందని కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు సమరశీల పోరాటాలు చేయాలన్నారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులు రాష్ట్రంలో 37వేల 381 మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు.వీరందరికీ ఎటువంటి షరతులు లేకుండా వృత్తి పెన్షన్ ఇవ్వాలని,ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినట్లు గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు ఇస్తామని, కల్లుగీత వృత్తిలో ఆధునీకరణ ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి చూపాలని. చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, నందనంలోని నీరా తాటి ఈత ఉత్పత్తుల ప్రాజెక్టు వెంటనే ప్రారంభించాలని,పెన్షన్ 4వేలు ఎక్సిగ్రేషియా పది



లక్షలకు పెంచాలని, సూర్యాపేట జిల్లా కేంద్రాశీలో తాటి, ఈత, ఉత్పత్తులను ఏర్పాటు చేసి గౌడ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని, డిమాండ్ చేశారు. ఇంకా రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు, పరిష్కరించాలని, ప్రకృతి సంపదను కాపాడాలని అన్నారు. రాష్ట్రంలో కోటి తాటి ఈత చెట్ల సంపద ఉన్నదని ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. నాటి నుండి నేటి వరకు అనేక హక్కులు సంఘం ద్వారా సాధించుకున్నామన్నారు. సొసైటీలు, గీచే వానికే చెట్టు పథకం, పెన్షన్, ఎక్సిగ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, నీరా కేఫ్, ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్టు లాంటి కొన్ని సమస్యలు సాధించుకున్నామన్నారు. కల్లుగీత కార్మి కుల కష్టాలను సమస్యలను పరిష్కారం చేయడానికి కల్లుగీత కార్మిక సంఘం రాజకీయ పార్టీలకతీతంగా పోరాటం చేస్తుందని అన్నారు.సంఘం జిల్లా అధ్యక్షు లు ఎల్గూరుగోవిందు మాట్లాడుతూ వృత్తిచేసే వారం దరికీ కంఠమయ రక్ష సేఫ్టీ కిట్ ఇవ్వాలని, తాటి చెట్ల పైనుండి పడిన వారికి మెడికల్ బోర్డు సర్టిఫికెట్ ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఇవ్వాలని, తాడిచెట్లు నరికిన వారిపై కఠినమైన చర్య తీసుకో వాలని, అర్హత కలిగిన గీత కార్మికులకు సభ్యత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్‌గ్రేషియా లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుణగంటి కృష్ణ డివిజన్ మాజీ అధ్యక్షులు గుండ గాని నాగభూషణం విగ్నేశ్వర సిల్క్ ప్రోప్రైటర్ బొమ్మ గాని సైదులు గౌడ్ జువెలరీస్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్ గౌడ్ డాక్టర్ కృష్ణ గౌడ్ లెక్చరర్ చికూరి కృష్ణ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు బొమ్మగాని మారయ్య గుండ గాని శ్రీనివాస్ రాచకొండ నాగరాజు బోడ సైదులు బోడ పరశురాములు గుణగంటి సైదులు సొసైటీ డైరెక్టర్ కప్పల శశిరేఖ ఎల్గూరి రామ్మూర్తి మాద నవీన్ బొమ్మగాని వెంకన్న ఎల్గూరి వెంకటేశ్వర్లు వేముల కుమారస్వామి పత్తిని సైదులు మాస్ దేశ గాని వెంకటరమణ గుణగంటి వెంకన్న అంతటి సైదులు ఎల్గూరివెంకన్న శిగ గణేష్ గుణగంటి ప్రవీణ్ బొమ్మగాని మహేష్ చంద్ర చిత్తలూరి సైదులు మరియు గౌడ సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తదిత రులు పాల్గొన్నారు

కామారెడ్డి జిల్లా ప్రజలకు విజయదశమి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు

కామారెడ్డి, అక్టోబర్ 19, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకలుగా నిలిచే బతుకమ్మ, విజయ దశమి (దసరా) పండుగలను పురస్కరిం చుకుని కామారెడ్డి జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల రంగురంగుల పూలతో అంద ంగా బతుకమ్మలను పేర్చి, మహిళలు, యువతులు, బాలికలు తొమ్మిది రోజుల పాటు సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో బతుకమ్మ పండు గను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించుకోవడం తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతిబిం బమని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, సామూ హిక ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ తెలం గాణ ప్రజల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విజయదశమి వర్వదినం జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నింపా లని ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రతి ఒక్కరిలో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు మరిన్ని విజయా లు సాధించేందుకు దోహదపడాలని కలెక్టర్ ఆకాం క్షించారు. జిల్లా ప్రజలందరూ బతుకమ్మ, విజయ దశమి పండుగలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధల తో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఈ సందర్భంగా సూచించారు.

పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా ఆయుధ పూజ, వాహన పూజ







-వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 19

దుర్గామాత నవరాత్రులలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హేమచంద్రపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజ, వాహన పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశా రు. ఆయుధ పూజ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలను ప్రత్యేకంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. ఆయుధ పూజ మన సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రజల రక్షణ, శాంతిభ ద్రతల పరిరక్షణలో ఆయుధాలు కీలక పాత్ర పోషిస్తా యని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆయుధాల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, క్రమశిక్షణ, అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం పోలీస్ వాహనాలకు వాహన పూజ నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక ్షణ, నేరాల నియంత్రణ, అత్యవసర సమయాల్లో ప్రజలకు తక్షణ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించే పోలీస్ వాహనాలను ఎప్పటికప్పుడు సక్రమమైన స్థితిలో ఉంచాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ వేడుకలను పురస్కరించుకుని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని పోలీస్ అధికారులు, సిబ్బందికి అన్న ప్రసాదాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూ డెం డీఎస్పీ ఆదినారాయణ, ఏఆర్ డీఎస్పీ సత్యనారా యణ, సీఐలు, ఆర్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు: మాజీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్

పాలకుర్తి అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):



పాలకుర్తి మండలకేంద్రంలో బీజేపీ నాయకుల సవాల్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ శ్రేణులు.పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుల నిరసన గళం నిర్వహించిన సందర్భంగా బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్ మాట్లాడుతూ.. ఖబడ్దార్ బీజేపీ నాయకుల్లారా ఎర్రబెల్లి దయన్న మచ్చలేని నాయకుడని,పాలకుర్తి అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావని,ఎర్రబెల్లిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని,సవాల్ విసిరిన బీజేపీ నాయకులు. బహిరంగంగా వచ్చి నిరూపించుకో వాలని, ఎర్రబెల్లి దయాకర్ రావు అభివృద్ధిని పాలకుర్తి ప్రజలు మరిచిపోరని,రాజకీయ ఆరోపణలు కాదు ఆధారాలతో నిరూపించాలని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా సవాల్‌ను ఎదుర్కొంటామని, దయన్న మీద తప్పుడు మాటలు మాట్లాడితే సహిం చేది లేదని,పేదలకు డబుల్ బెడ్ రూంలను తన సొంత ఖర్చులతో భూమి కొని నిర్మించారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల, పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పొత్తులపై సరికొత్త పంచాయతీ

-తెలంగాణ రాజకీయాల్లో అంతుచిక్కని సమీకరణాలు..

-ఆరోపణల వెనుక అసలు వ్యూహాలేంటి?

తెలంగాణ పత్రిక ప్రతినిధి, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 19:



తెలంగాణ రాజకీయాల్లో పొత్తుల అంశం మరోసారి వేడి పుట్టిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య పరస్పర విమర్శలు, రాజకీయ ఆరోపణలు కొత్త చర్చకు తెరలేపుతున్నాయి. ఒకరిపై మరొకరు రహస్య అవగాహన ఉందంటూ విమర్శలు గుప్పిస్తుండట ంతో.. రాష్ట్ర రాజకీయాల్లో అసలు ఏం జరుగుతోం దన్న ఆసక్తి పెరుగుతోంది. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, పార్టీల మధ్య మాటల యుద్ధం మాత్రం ఇప్పటి నుంచే రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తోంది.

ఆరోపణల రాజకీయాలు.. సరే ఆధారాల సంగతేంటి?

ప్రత్యర్థి పార్టీల మధ్య పొత్తులపై ఆరోపణలు తెలంగాణ రాజకీయాలకు కొత్తేమీ కాదు. అయితే ఒక పార్టీ మరో పార్టీతో లోపాయికారీ అవగాహనతో వ్యవహరిస్తోందని విమర్శలు చేసినప్పుడు.. అందుకు ఆధారాలు ఏమిటన్న ప్రశ్న సహజంగానే వస్తుంది. రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న విమర్శలా? లేక తెరవెనుక నిజంగానే ఏదైనా వ్యూహం ఉందా? అన్నది స్పష్టత రావాల్సిన అంశం. ఆరోపణలు చేయడం సులభమే.. వాటిని ఆధారాలతో నిరూపించడమే అసలు పరీక్ష.

కాంగ్రెస్‌కు అధికారం.. ప్రతిపక్షాలకు సరికొత్త వ్యూహం!

అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన, హామీల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం కీలకంగా మారాయి. మరోవైపు బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ తిరిగి రాజకీయ బలాన్ని పెంచుకో వాలని ప్రయత్నిస్తోంది. బీజేపీ కూడా రాష్ట్రంలో తన రాజకీయ ప్రాధాన్యాన్ని పెంచుకునే దిశగా అధికార, ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మూడు పార్టీల రాజకీయ వ్యూహాలు, పరస్పర ఆరోపణలు రాష్ట్ర రాజకీయ చర్చకు కేంద్రంగా మారుతున్నాయి.

పొత్తుల లెక్కలు ముఖ్యమా.. లేక ప్రజా సమస్యలా..?


రాజకీయ పార్టీలు ఎవరితో కలిసి పనిచేస్తాయి? ఎవరిని ప్రత్యర్థిగా చూస్తాయి? అన్నది వాటి రాజకీయ నిర్ణయం. కానీ ఆ చర్చలో ప్రజా సమస్యలు మరుగున పడకూడదు. రైతుల ఇబ్బందులు, నిరుద్యోగం, భూ వివాదాలు, పట్టణాల్లో మౌలిక వసతుల కొరత వంటి అంశాలపై పార్టీలు తమ కార్యాచరణను వెల్లడించాల్సిన అవసరం ఉంది. పొత్తులపై విమర్శలు చేసే నేతలు ప్రజలకు ఏం చేయబోతున్నారో కూడా చెప్పాలి.

తెరపై మాటల యుద్ధం.. తెరవెనుక వ్యూహమేంటి..?

తెలంగాణ రాజకీయాల్లో పొత్తులపై జరుగుతున్న చర్చ భవిష్యత్తులో ఎలాంటి మలుపు తీసుకుంటుందో ఇప్పుడే చెప్పలేం. ప్రస్తుతం వినిపిస్తున్న ఆరోపణలను నిర్ధారిత రాజకీయ ఒప్పందాలుగా పరిగణించడానికి ఆధారాలు అవసరం. పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేస్తేనే ఊహాగానాలకు తెరపడుతుంది. చివరికి ప్రశ్న ఒక్కటే.. పొత్తుల పంచాయతీ రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసమా? ప్రజల ప్రయోజనాల కోసమా? దీనికి సమాధానం నేతల మాటల్లో కాదు.. వారి నిర్ణయాల్లో, ప్రజలకు అందించే పాలనలో కనిపించాలి.

ఏడుపాయల దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సతీమణి సునీత రెడ్డి

పాపన్నపేట,అక్టోబర్ 19:(తెలంగాణ పత్రిక)



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో సోమవారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోల శశిధర్ రెడ్డి సతీమణి సునీత రెడ్డి,యూసుఫ్ పేట సర్పంచ్ అనిత నరేందర్ రెడ్డి, దాకారెడ్డి గారి మధుసూదన్ రెడ్డి, కవితరెడ్డి,కవిత తదితరులు ఏడుపాయల గోకుల్ షెడ్ లో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ గత 19సం.గా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా నవరాత్రుల ప్రత్యేక పూజారులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,సాయిబాబా, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 19 అక్టోబర్





ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలనీ అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్ర మంలో భాగంగా మెదక్ కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల నుంచి పిర్యాదులను స్వీకరిం చారు. మొత్తం(సాధారణ)16 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భ ంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమ ంలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ఏ,వో యూనస్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మార్కండేయ నవదుర్గ ఆలయాల్లో టి. జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు



జగిత్యాల, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని మార్కండేయ నవదుర్గ ఆలయాల్లో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి కుటుంబ సమేతంగా మార్కండేయ ఆలయం నవదుర్గ ఆలయాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జీవన్ రెడ్డి పేరుపై తన కుమారుల కుటుంబ సభ్యులపై ప్రత్యేక పూజలు నిర్వహించి వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనాలు అందజేశారు.

ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 19



యాదాద్రి భువనగిరి జిల్లా సర్పం చుల ఫోరం అధ్యక్షులు, కొండా పురం గ్రామ సర్పంచ్ కొప్పుల వెంక ట్ రెడ్డి గ్రామ, మండల, జిల్లా ప్రజ లకు విజయదశమి పండుగ శుభాకా ంక్షలు తెలిపారు.ఎవిజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపా లని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే నిధులను నిరంతరం సమకూర్చుకు ంటూ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారు. తన ఆధ్వర్యంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల సంక్షేమానికి పాటుపడు తున్నారు. ప్రజల ఆశీర్వాదాలతో కొండాపురం గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని కొప్పుల వెంకట్ రెడ్డి తెలిపారు.

ప్రజావాణిలో ఖాళీ కుర్చీలు.... అధికారుల డుమ్మా!



ముధోల్: 19అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ప్రజల సమస్యలను నేరుగా తెలు సుకుని పరిష్కరించేందుకు ప్రభు త్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు లేక ఖాళీ కుర్చీలు ఉండడంతో సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని మండల పరిషత్తు కార్యాల యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఐదుగురు అధికారులు తప్ప ఇతర శాఖల అధికారులు డుమ్మా కొట్టారు.తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందాలనే ఆశతో కార్యాలయానికి వచ్చిన ప్రజలకు నిరాశ ఎదురైంది. అధికారులు అందుబాటులో లేకపో వడంతో కొందరు ఫిర్యాదులు అం దించకుండానే వెనుదిరిగినట్లు సమాచారం.ప్రజల సమస్యలను వినాల్సిన అధికారులే ప్రజావాణికి కార్యక్రమానికి పత్తా లేకుండా పోవడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలని స్థానికులు ప్రశ్నిస్తు న్నారు. ప్రజావాణికి గైర్హాజరైన అధికారులపై ఉన్నతాధి కారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

సొంత నిధులతో ఏర్పాటు చేసిన బతుకమ్మ బావిని ప్రారంభించిన

-మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్



జగిత్యాల, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలతో కలసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు తీసుకొచ్చిన బతుకమ్మలను అందంగా అలంకరించగా వాటిలో ఉత్తమంగా అలంకరించిన మొదటి పది బతుకమ్మలను ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. కృష్ణానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ బావిని అడువాల జ్యోతి తన సొంత నిధులతో నిర్మించగా ఆమె ప్రారంభించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఉపయోగపడేలా బతుకమ్మ బావిని ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పులి రమాదేవి కో-ఆప్షన్ వీరబత్తిని పద్మజ శ్రీనివాస్, శ్రీ అభయ ఆంజనేయ ఆలయ ట్రస్ట్ మెంబర్స్ స్థానికులు నాయకులు పాల్గొన్నారు.

దసరా పండుగ సందర్భంగా చంద్రధాన పరిశుభ్రత కార్యక్రమం

కల్వకుర్తి అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక





తలకొండపల్లి మండలం దసరా పండుగను పురస్కరించుకొని చంద్ర దన గ్రామంలో గ్రామ సర్పంచ్ సొ ల్లు రంగమ్మ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిం చారు గ్రామ అభివృద్ధి పరిశుద్ధాన్ని దృష్టిలో ఉంచుకొని దసరా పండుగ రోజున గ్రామ ప్రజలు సంప్రదాయ బంధంగా జమ్మి పూజ కోసం వెళ్లే ప్రాంతాన్ని శుభ్రం చేయించడం జరిగింది పండుగకు వచ్చే గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశు భ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టారు గ్రామ సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజల ఆరోగ్యం మరియు గ్రామ పరిశుభ్రతే ధ్యేయంగా ముందుకు సాగడం అభినందనీయం అన్నారు.

పేదల సంక్షేమం.. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలి: బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 19



బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు సీ ఎన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజల కు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు, వలిగొండ మండలం ఆరూరు గ్రామ ప్రజలకు విజయ దశమి దసరా పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజ లందరూ సుఖసంతోషాలతో, ఆ యురారోగ్యాలతో, ఐశ్వర్యంతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవే లక్ష్యంగా పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ, ఆపదలో ఉన్నవారికి తన వంతు సహకారం అందించడం ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి, పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, పేదలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించే గొప్ప అవకాశాలని అన్నారు. గ్రామాల అభివృద్ధితోపాటు విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దుర్గామాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ విజయదశమి ప్రతి కుటుంబానికి కొత్త ఆశలు, విజయాలు, అభివృద్ధిని అందించాలని సీఎన్ రెడ్డి కోరుకుంటూ ప్రజలందరికీ మరోసారి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఏడుపాయల వనదుర్గమ్మను దర్శించుకున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

-కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు.

పాపన్నపేట, అక్టోబర్ 19:(తెలంగాణ పత్రిక)

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు.కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా ఏడుపాయల వనదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమా ర్చనలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో సన్మాని ంచి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా



తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. వనదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండా లని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబానికి ఆయుం ారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, ప్రజల జీవితాల్లో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని అమ్మవారిని




ప్రార్థించినట్లు తెలిపారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవా లు భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొంది స్తాయని పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలం దరికీ మేలు జరగాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక ము ఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విజయ దశమి పండుగ లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి, అక్టోబర్ 19,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

దేవదానవులు పాల సముద్రం చిలికించిన రోజు అమృతం లభించిన రోజు గా దేవతలకు లభించిన విజయంగా దీన్ని భావిస్తారు శ్రావణ నక్షత్రం లో ఆశ్వీయుజమాసం లో దశమి కి విజయ అనే సంకేతం ఉంది అందుకే ఈ తీతికి విజయదశ మి అనే పేరు వచ్చింది. ఈ రోజు తీతి వార,నక్షత్ర, ఫలలతో సంబంధం లేకుండా ఏ పని చే సిన, మూహూర్తాలుపెట్టుకున్న విజయంసిద్ధిస్తుంది. చింతా మణిఅనేమహాగ్రంధంఅశ్వియుజ మాస శుక్ల దశిమి నక్షేత్రోదయా వేళనే విజయం అని తెలుపు చున్నది. సకల వాంఛితర్దసాధ కమైనదని గురువా క్యం. శ మి పూజ చేసుకొనే ఆ రోజు మరిం త ముఖ్యమైనది శ మీ వృక్షం అంటే జమ్మి చెట్టు. అజ్ఞాతవా సంలో ఉన్న పాండవులు దాని పైఆయుధా లుదాచిఉంచారు. అజ్ఞాతవాసం పూర్తి అవగానే ఆ వృక్ష రూపాన్ని



పూజించి ప్రారర్థించితిరిగి ఆయుధా లను వస్త్రాలను పొంది శమి వృక్ష రూపామున ఉన్న అపరాజీతా దేవిని ఆశీస్సులు పొందికౌరవు ల పై విజయం సాధించారు. శ్రీ రాముడు విజయదశమి రో జున అపరాజీతాదేవినిపూజిం చి రావణుడిని సంహరి ంచి వి జయం సాధించారు శమిపూజ అనంతరం పాలపిట్ట ను చూసే ఆనవాయితీ కూడా తెలంగా ణలో ఉంది.ఇలా నవరాత్రులు జరుపుకుని విజయ దశమి రోజున సాయంత్రం నక్షత్ర దర్శ న విజయ సమయాన శమీ వృక్షంజమ్మి చెట్టు వద్ద గల అపరాజీతా దేవిని పూజించి ఈ క్రింది శ్లోకం చదివి ప్రదీక్షణా లు చేస్తారు శమి శమియతే పాపం శమి శత్ర నివారిణి అర్జునస్య దానిర్ధారి రామస్య ప్రియదర్శిని పై శ్లోకం వ్రాసు కున్న చీటీలు అందరూ ఆ చెట్టుకొమ్మలకుతగిలిస్తారు.ఇలా చెయ్యడం వాళ్ళ అమ్మ వారి కృపతో పాటు శని దోష నివారణ జరుగుతుంది అనేది విజయదశమి ఒక్క పండుగ యొక్క ప్రతీతిఅందరికి విజ య దశమి శు భాకాంక్షలు.

తిమ్మాయిపల్లిలో వైభవంగా శ్రీ సప్తశతి చండీయాగం



నంగునూరు, అక్టోబరు 19(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం శ్రీ సప్తశతి చండీయాగాన్ని వైభవంగా నిర్వహించారు. ది రాక్ స్టార్ యూత్ అసోసియేషన్, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రముఖ వేద పండితులు అజయ్ శర్మ, వారి శిష్య బృందం ఈ యాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా అజయ్ శర్మ మాట్లాడుతూ, చండీ



యాగం నిర్వహించడం వల్ల మానసిక ప్రశాంతత, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని తెలిపారు. భక్తితో అమ్మవారిని పూజించడం వల్ల ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని వివరించారు. యాగం అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. గ్రామ సర్పంచి చేర్యాల రాజు, రెడ్డి సంఘం సభ్యులు, దిరాక్ స్టార్ యూత్



అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

షాపింగ్ మాల్ నందు ట్రాఫిక్ జామ్

-వాహనదారులకు ఇబ్బంది

కామారెడ్డి ,అక్టోబర్ 19 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద గల కిసాన్ షాపింగ్ మాల్ వద్ద దసరా పండగ సందర్భంగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. బట్టల కొనుగోదారులు షాపుకు వచ్చినప్పుడు వారి వాహ నాలు శాపం ముందే రోడ్డుపైకి పార్టీ చేయడంతో ఆ రోడ్డు వెంట వెళ్లే హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు రాకపోకలకు టీవిరా ఇబ్బందులు కలుగుతున్నాయి గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతోంది ఫలితంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు షాపింగ్ మాల్ యజమాన్యం వారు ట్రాఫిక్ ఆంక్షలు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు అంటున్నారు వాహనాల పార్కింగ్కు



ప్రత్యేక స్థలాన్ని కేటాయించి ఉంటే షాప్ ముందు వాహనాలు సందడి ఉండకపోయేదని షాప్ ముందే వాహనాలు ఉంచడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి ప్రమాదాలు కూడా



జరిగే అవకాశం లేకపోలేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది షాప్ యజమాన్యం వారు తగిన శ్రద్ధలు తీసుకొని వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలయకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు వినియోగదారులు కోరుతున్నారు.

ఎల్వి గ్రామ శివారులోని ఆలయం చోరీ

తానూర్:19అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎల్వి గ్రామ శివారులో ఉన్న ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఎస్ఐ షేక్ జుబేర్ తెలిపిన వివరాల ప్రకారం...ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆలయం తాళాన్ని రాయితో పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. సుమారు 11 తులాల వెండి కిరీటం, రెండు తులాల వెండి తీగలను అపహరించినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న తానూరు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ సహాయంతో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



బహిరంగ చర్చకు సవాల్ విసిరితే అరెస్టులా

-ఎర్రబెల్లి నిజాలు బయటపడతాయనే భయంతోనే అడ్డుకుంటున్నారని బీజేపీ నేతల ఆరోపణ!

పాలకుర్తి అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు పాకనాటి దామోదర్‌రెడ్డి, చర్చ జరగకుండా పోలీసులపై ఒత్తిడి తెచ్చి బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయించారని ఆరోపించారు. బహిరంగ చర్చ జరిగితే డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించిన స్థలాల వ్యవహారంలో వాస్తవాలు బయటపడతాయనే ఉద్దేశంతోనే ఈ చర్యలకు పాల్పడ్డారని ఆయన విమర్శించారు. ఈ వ్యవహారానికి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, ప్రత్యక్ష చర్చకు అవకాశం కల్పించకపోయినా త్వరలోనే పత్రికాముఖంగా అన్ని వివరాలను వెల్లడిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ నిధులు, స్థలాల కేటాయింపుల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనే అంశా లపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, "బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయకుండా మమ్మల్నే ఎందుకు అరెస్టు చేస్తున్నారు? దీనిపై ప్రజలకు సమాధానం చెప్పాలి. ఎమ్మెల్యే, ఎర్రబెల్లి దయాకర్‌రావు మధ్య సంబంధాలపై ప్రజలకు అనుమానాలు కలుగుతున్నాయి" అని ప్రశ్నించారు. తమపై కేసులు నమోదు చేయాలని పోలీసులపై ఒత్తిడి తెస్తున్నది ఆ ఇద్దరు నాయకులేనని వారు ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులతో గొంతు నొక్కాలని చూడటం సరికాదని పేర్కొన్నారు. అరెస్టులతో తమ పోరాటాన్ని ఆపలేరని, ఆధారాలతో సహా ప్రజల ముందుకు వచ్చి వాస్తవాలను వెల్లడిస్తామని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో బీజేపీ పాలకుర్తి మండల అధ్యక్షుడు మారం రవికుమార్, జిల్లా నాయకుడు దొంగరి మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, మండల ఉపాధ్యక్షుడు పబ్బ సంతోష్ తదితరులు ఉన్నారు.



టీ.జీ.పీ.ఎస్.సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

-పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ర్వహించేందుకు అన్ని చర్యలు

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 19

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీ.జీ.పీ.ఎస్.సీ) ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించనున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షలకు (సీబీటీ) పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలిలో అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××), అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి సంబంధించి పరీక్షల నిర్వహణపై టీ.జీ.పీ.ఎస్.సీ చైర్మన్ బుర్రా వెంకటేశం సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి పలు సూచనలు చేశారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,,మెదక్ జిల్లాలోని నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి లోపరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××) పోస్టులకు సంబంధించి రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఈ పరీక్షలకు మొత్తం 200 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. మొదటి సెషన్‌కు ఉదయం 8.30 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, ఉదయం 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారని తెలిపారు. రెండో సెషన్‌కు మధ్యాహ్నం 1 గంట నుంచి అనుమతిస్తారని, మధ్యాహ్నం 2 గంటలకు గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఈ సమయాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, పుస్తకాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడంతో పాటు, కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏవో యూనస్, నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



దేశ సమైక్యత, సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-దేశభక్తితోనే బలమైన భారత నిర్మాణం

-నంగునూరులో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పథసంచలన్

నంగునూరు, అక్టోబర్ 19(తెలంగాణ పత్రిక):

దేశ సమైక్యత, రక్షణతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మెదక్ విభాగ్ ప్రచార ప్రముఖ్ బండి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని యువతకు సూచించారు. ప్రతి వ్యక్తిలో దేశభక్తి భావాన్ని పెంపొందించినప్పుడే బలమైన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు ఖండ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పథసంచలన్ నిర్వహించారు. స్వయం సేవకులు క్రమశిక్షణతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బండి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ పునరుద్ధరణకు కృషి చేస్తోందని ఆయన అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల జీవితాలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. వారి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ భరత మాతను గౌరవిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడ విపత్తులు సంభవించినా సేవా కార్యక్రమాల్లో ఆర్ఎస్ఎస్ ముందుంటుందని తెలిపారు. సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా స్వదేశీ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చాలని సూచించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నంగునూరు ఖండ కార్యవాహ రాగుల వీరారెడ్డితో పాటు పలువురు స్వయం సేవకులు పాల్గొన్నారు.



రైతులకు పంట నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి

-24 గంటల ఉచిత విద్యుత్ హామీ ఏమైంది? ఎనిమిది గంటలు కూడా సక్రమంగా రావడం లేదు

-రైతులు, కౌలు రైతులను మోసం చేశారు.. పంట బోనస్‌పై బోగస్ హామీలిచ్చారు

-కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ఆగ్రహం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక)

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు నష్టపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎనిమిది గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదు

2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని దొడ్డి శ్రీనివాస్ గుర్తుచేశారు. అయితే, క్షేత్రస్థాయిలో రైతులకు ఎనిమిది గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని విమర్శించారు. విద్యుత్ కోతల కారణంగా సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాలను సమగ్రంగా అంచనా వేసి, అర్హులైన రైతులకు పారదర్శకంగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సాగు కోసం పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక, అప్పుల భారంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో ప్రభుత్వం వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

కౌలు రైతులకు కూడా న్యాయం చేయాలి

భూములను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులు సైతం పెట్టుబడులు పెట్టి నష్టాలను ఎదుర్కొంటున్నారని దొడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. భూమిపై యాజమాన్య హక్కులు లేకపోవడంతో ప్రభుత్వ సహాయం పొందడంలో కౌలు రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన కౌలు రైతులను గుర్తించి, వారికి కూడా నష్టపరిహారం, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు.

పంట బోనస్ హామీలను అమలు చేయాలి

ఎన్నికల సమయంలో పంట బోనస్ ఇస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వాటి అమలులో స్పష్టత చూపడం లేదని దొడ్డి శ్రీనివాస్ విమర్శించారు. రైతులకు హామీలు ఇవ్వడమే కాకుండా, వాటిని ఆచరణలో అమలు చేసి వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలని సూచించారు. రైతుల సంక్షేమం కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితం కాకూడదని, ఇచ్చిన హామీలపై ప్రభుత్వం జవాబుదారీగా వ్యవహరించాలని అన్నారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్న దొడ్డి శ్రీనివాస్, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించడం, పంట నష్టపరిహారం చెల్లించడం, కౌలు రైతులకు న్యాయం చేయడం, పంట బోనస్ హామీలను అమలు చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

నూకపల్లి శ్రీ సరస్వతీ దేవాలయంలో చండీ హోమంలో పాల్గొన్న

-మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణిశ్రీనివాస్




జగిత్యాల, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని నూకపల్లి శ్రీ సరస్వతీ దేవాలయంలో నిర్వహించిన చండీ హోమం కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణిశ్రీనివాస్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేదమంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన చండీ హోమంలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని జగిత్యాల పట్టణం సుఖసంతోషాలతో ఆయు రారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి శేషవస్త్రాన్ని సమర్పించి మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజే శారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోయినపల్లి ప్రశాంత్ రావు భక్తులు ఆలయ అర్చకులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహిషాసుర మర్ధిని అవతారం

పాలకుర్తి,అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):



పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన స్వయంభూ శ్రీ సోమే శ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలోని శ్రీ చండిక అమ్మవారి దేవాల యంలో చండిక అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. అర్చకులు వేదపండితులు తెలం గాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మెన్ డివిఆర్ శర్మ అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

విజయదశమి వేళ దమ్మపేటలో జమ్మి చెట్ల నాటే మహోత్సవం

-ఊరి సంక్షేమం కోసం ప్రజలందరూ తరలిరావాలి కామవరపు విజయ మారుతి శర్మ

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 19





దమ్మపేట: విజయదశమి పర్వది నాన్ని పురస్కరించుకుని దమ్మపేట పట్టణానికి ఈశాన్య దిశలో, అత్యం వారి చలక ఎదురుగా, యరకరాజు సూర్యనారాయణరాజు తోట ముం దు భాగంలో జమ్మిచెట్లు నాటే పవి త్ర కార్యక్రమాన్ని నిర్వహించను న్నారు. మధ్యాహ్నం 2 గంటల 16 నిమిషాలకు జరిగే ఈ మహత్కార్య ంలో అశ్వారావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, గ్రామ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు చేతుల మీదుగా జమ్మిచెట్లను నాటనున్నారు. గ్రామ శ్రేయస్సును, ప్రజల సౌభా గ్యాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహిస్తున్న ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ పెద్ద లు, ప్రజలు, ప్రతి ఒక్కరూ ఉత్సా హంగా పాల్గొని అపరాజి తాదేవి దివ్య అనుగ్రహాన్ని పొందాలని కామవరపు విజయమారుతి శర్మ సిద్ధాంతి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి అవసరమైన స్థలాన్ని అడిగిన వెంటనే కేటాయించి, తన సొంత ఖర్చులతో స్థలాన్ని సర్వాంగ సుందరంగా సిద్ధం చేయించిన సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబుకు కామవరపు విజయమారుతి శర్మ సిద్ధాంతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా స్థలం కేటాయింపులో సంపూర్ణ సహకారాన్ని అందించిన యరకరాజు సూర్యనారాయణరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ ఐక్యతను, శ్రేయస్సును పెంపొందించే ఈ దివ్య కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కామవరపు విజయమారుతి శర్మ సిద్ధాంతి మనస్ఫూర్తిగా కోరారు.

హరిపురంలో దుర్గామాత సన్నిధిలో కుంకుమ పూజ, చండీ హోమం





తెలంగాణ పత్రిక అక్టోబర్ 19

ఓదెల మండలం హరిపురం గ్రామంలోని గాంధీనగర్‌లో గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో దుర్గామాత సన్నిధిలో కుంకుమ పూజ, చండీ హోమం, అన్నదాన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ జెడ్పీటీసీ గంట అక్షిత రాములు యాదవ్ దంపతులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవాని మాలధారులు పర్వతాలు, రాజ్ కుమార్, ఐలేశం, మహేష్, కుమారస్వామి, విజేందర్, ఆసారి మహేందర్, మాకోటి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి హోమం



తానూర్: 19అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని ఆయా గ్రామాలలో సోమవారం దుర్గామాత మండపాల వద్ద హోమం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రాలు నడుమ హోమం కార్యక్రమాన్ని చేపట్టారు అమ్మవారి అనుగ్రహంతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ హోమం కార్యక్రమంలో దంపతులు పాల్గొని హోమాన్ని నిర్వహించారు భక్తుల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. హోమంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

హెచ్ ఎం, జేపీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి ,అక్టోబర్ 19, తెలంగాణ పత్రిక జిల్లా ప్రభుత్వం

వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో గత 20 సంవత్సరాలుగా వివిధ 78 కేడర్లలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగుల ప్రతినిధులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా వైద్య ఆరోగ్యశాఖలో వివిధ కేడర్లలో సేవలందిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని రెగ్యులరైజేషన్‌తో పాటు తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి అండగా ఉంటుందని తెలిపారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు. ఎన్ హెచ్ ఎం, జేపీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అధ్యక్షులు తల్లపల్లి సుమన్, మారుతి, హరీష్, పద్మజ, సందీప్, మనోజ్ కుమార్,భరత్ కుమార్, ప్రవీణ్, అశ్విని, హరీష్ గౌడ్,అఖిల్ గౌడ్, నవీన్, వేణు మాధవ్, కవిత,స్వరూప, సుజాత, సరిత, ఇంద్ర, స్వప్న, సునీత, యాద్దామా, అన్నపూర్ణ, ఉన్నారు.

షఫీ రియల్ ని కలిసిన మాచారెడ్డి మండల ప్రజా ప్రతి నిధులు

కామారెడ్డి, అక్టోబర్ 19,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గం ఉమ్మ డి మాచారెడ్డి మండలా నికి చెంది న కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ సురేష్ నర్సింగ్ రావు ఆధ్వర్యం లో నాయకు లు సర్పం చులు, ఉపసర్పంచ్ లు, డైరెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

సంప్రదాయ పరిరక్షణకు మెట్లకుంట, తుంకుమెట్ల ఆదర్శం

-హైందవ ఆచార వ్యవహారాలతో దేవి నవరాత్రుల నిర్వహణ.. హిందూ ధర్మ పరిరక్షణ కమిటీక, జై భవాని కమిటీకి ఘన సన్మానం

-జై హనుమాన్ ఉత్సవ కమిటీ

-రాజారాం రెడ్డి ఆధ్వర్యంలో

బొంరాస్‌పేట్ (అక్టోబర్ 19) తెలంగాణ పత్రిక:





మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునికత వైపు అడుగులు వేస్తున్నప్పటికీ తమ మూలాలను, సంస్కృతి సంప్రదాయాలను మరువకుండా వాటిని ఆచరణలో కొనసాగించడం సమాజానికి ఎంతో అవసరమని పలువురు పేర్కొన్నారు. ఈ ఆలోచనకు ప్రతీకగా నిలిచేలా మెట్లకుంట గ్రామంలో హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలను హైందవ ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించిన కమిటీ సభ్యులను చౌదర్‌పల్లి జై హనుమాన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దేవి నవరాత్రులు హైందవ సమాజంలో ఎంతో విశిష్టమైన ఆధ్యాత్మిక పర్వదినాలని, తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో ఆరాధించడం ద్వారా భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ధర్మం పట్ల విశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చని కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు. మెట్లకుంటలో నవరాత్రి ఉత్సవాలను కేవలం వేడుకగా కాకుండా హైందవ సంప్రదాయాల పరిరక్షణకు ఒక వేదికగా నిర్వహించడం అభినందనీయమన్నారు.

సంప్రదాయాలకు ప్రాధాన్యం

మెట్లకుంటలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో పూజా విధానాలకు, ఆచార వ్యవహారాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను పాటిస్తూ ఉత్సవాలను కొనసాగించడం ద్వారా గ్రామంలోని చిన్నారులు, యువతకు కూడా మన సంస్కృతి, ఆచారాలపై అవగాహన కల్పించే అవకాశం ఏర్పడిందని తెలిపారు. నేటి తరం సాంకేతికతకు దగ్గరవుతున్న సమయంలో మన మూలాలను గుర్తు చేసుకోవడం, వాటిని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు.

ధర్మ పరిరక్షణకు ప్రోత్సాహం

గ్రామాల్లో హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించే కమిటీలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు జై హనుమాన్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. సంప్రదాయబద్ధంగా ఉత్సవాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి గౌరవించడం వల్ల మరిన్ని గ్రామాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు స్ఫూర్తి లభిస్తుందని అన్నారు. హైందవ ధర్మం అనేది కేవలం పూజా విధానాలకు మాత్రమే పరిమితం కాదని, ఇందులో జీవన విధానం, సంస్కృతి, కుటుంబ విలువలు, పెద్దలను గౌరవించడం, సమాజం పట్ల బాధ్యత వంటి ఎన్నో అంశాలు ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విలువలను చిన్నతనం నుంచే పిల్లలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

భావితరాలకు స్ఫూర్తిగా...

ప్రస్తుత తరానికి అందుబాటులో ఉన్న ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తమ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన ఉండాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు సూచించారు. గ్రామాల్లో నిర్వహించే పండుగలు, జాతరలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఒక్కచోట చేర్చడమే కాకుండా పరస్పర ఆత్మీయత, ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దేవి నవరాత్రి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించిన మెట్లకుంట హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ సభ్యుల కృషిని అభినందిస్తూ జై హనుమాన్ ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఇకముందు కూడా గ్రామాల్లో హైందవ సంప్రదాయాలను కొనసాగించే కార్యక్రమాలకు తమ వంతు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మెట్లకుంట హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు గుర్తింపు లభించడం మరింత బాధ్యతను పెంచుతుందని, భవిష్యత్తులో కూడా ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో చౌదర్‌పల్లి జై హనుమాన్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు రాజారాం రెడ్డి, ఈ. వెంకటయ్య, నర్సయ్య, పుల్లయ్య, రామ్‌రెడ్డి, శ్రీనివాస్, నాగురావు, ఎష్ట నర్సింలు, ఉప్పరి జగదీష్, బాబయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు. మెట్లకుంట హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అమనగల్ పోలీస్ స్టేషన్ ఫ్యూచర్ సిటీ కమీషనరేట్

-దసరా పండుగ నిర్వహణకు శాంతి కమిటీ సమావేశం

కల్వకుర్తి అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక





ఈ రోజు అమనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు మరియు దుర్గామాత ఉత్సవ నిర్వాహకుల సమన్వయంతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే దసరా పండుగను ప్రశాంతంగా, సోదరభావంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాల్సిన అవసరంపై ప్రజలకు, యువతకు అవగాహన కల్పించారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడరాదని, పోలీసుల సూచనలు పాటిస్తూ ఉత్సవాలను క్రమశిక్షణతో నిర్వహించుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, అల్లర్లు సృష్టించే వారు, గొడవలకు పాల్పడేవారు మరియు ప్రజాశాంతికి భంగం కలిగించే వ్యక్తులపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుంది. పండుగ సమయంలో ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అల్లర్లు సృష్టించినా, దాడులకు పాల్పడినా, ప్రజలకు ఇబ్బందులు కలిగించినా లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, వారి పట్ల ఎలాంటి ఉపేక్ష లేకుండా సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, నేర తీవ్రతను బట్టి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది. ప్రజలందరూ పరస్పర సహకారంతో దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని అమనగల్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ హెచ్ ఓ అమనగల్ పోలీస్

మెట్లకుంటలో ఘనంగా దుర్గామాత నిమజ్జనోత్సవం

-భజన పాటలు, భక్తుల నృత్యాలతో మార్మోగిన గ్రామం

బొంరాస్‌పేట్(అక్టోబర్ 19)తెలంగాణ పత్రిక ప్రతినిధి:



బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా దుర్గామాత నిమజ్జనోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలందుకున్న అమ్మవారికి భక్తులు భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి నామస్మరణతో నిమజ్జనోత్సవం ఉత్సాహంగా సాగింది. నిమజ్జనోత్సవంలో భజన పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు భక్తి గీతాలు ఆలపిస్తూ అమ్మవారిని స్మరించుకున్నారు. భజన పాటలకు అనుగుణంగా యువత, భక్తులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామ వీధుల్లో భక్తుల సందడి కనిపించింది. చిన్నా, పెద్దా తేడా లేకుండా గ్రామస్తులు ఉత్సవంలో భాగస్వాములై అమ్మవారికి ఘనంగా వీడ్కోలు పలికారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను గ్రామస్తులు ఐకమత్యంతో నిర్వహించగా, నిమజ్జన కార్యక్రమంతో ఉత్సవాలు ముగిశాయి. భక్తి, సంప్రదాయం, సామూహిక భాగస్వామ్యంతో జరిగిన ఈ వేడుకలు గ్రామస్తుల్లో ఆనందాన్ని నింపాయి. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.

అయోధ్య బాలరాముడి ప్రతిమను ఎంపీ డీకే అరుణకు అందజేసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

-శ్రీరాముడి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19 (తెలంగాణ దిన పత్రిక)



షాద్‌నగర్ పర్యటనకు విచ్చేసిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణకు బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అయోధ్య బాలరాముడి పవిత్ర ప్రతిమను అందజేసి ఘనంగా సత్కరించారు. ఇటీవల అయోధ్యలోని శ్రీరామజన్మభూమిని దర్శించుకుని బాలరాముడి ఆశీస్సులు పొందిన శ్రీవర్ధన్ రెడ్డి, ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణకు శాలువా కప్పి గౌరవించారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీరామచంద్రుడి దివ్య ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీరాముడిని ప్రార్థించినట్లు తెలిపారు. అయోధ్య బాలరాముడి పవిత్ర ప్రతిమను ఎంపీ డీకే అరుణకు అందజేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. శ్రీరాముడి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

70వ సంవత్సరంలోకి గీత కార్మికుల సంఘం

-గీత కార్మికుల హక్కుల సాధనకు ధర్మభిక్షం చేసిన సేవలు చిరస్మరణీయం

-ముడిమ్యాల్‌లో గీత పనివాళ్ల సంఘం జెండా ఆవిష్కరణ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19 (తెలంగాణపత్రిక)

గీత కార్మికుల హక్కుల సాధనకు, వారి సంక్షేమానికి నిరంతరం పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతున్న తెలంగాణ రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం 69 సంవత్సరాలు పూర్తి చేసుకుని 70వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ముడిమ్యాల్ గ్రామంలో ఆదివారం సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గీత పనివాళ్ల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎం. సుధాకర్ గౌడ్, గ్రామ సర్పంచ్ జి. శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు, గీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన ధర్మభిక్షం గీత పనివాళ్ల సంఘాన్ని స్థాపించి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని కొనియాడారు. గీత కార్మికుల జీవనోపాధి, గౌడ



కులవృత్తి పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. గీత కార్మికులకు సామాజిక న్యాయం కల్పించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి సంఘం ఎన్నో ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. ప్రతి గీత కార్మికుల సొసైటీకి పది ఎకరాల భూమి కేటాయించాలని, సొసైటీలకు సంబంధించిన లైసెన్సుల సమస్యలను పరిష్కరించాలని, 610 జీవో అమలుతో పాటు అరసు వ్యవస్థను రద్దు చేయాలని సంఘం పోరాటాలు చేసినట్లు నాయకులు గుర్తుచేశారు. తాటి చెట్లపై నుంచి పడి మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో సొసైటీలను రద్దు చేసిన సందర్భంలో వాటిని తిరిగి పునరుద్ధరించేందుకు సంఘం కృషి చేసిందని పేర్కొన్నారు. గత ఏడు దశాబ్దాలుగా గీత కార్మికుల హక్కుల పరిరక్షణ, కులవృత్తి అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం సంఘం పోరాటాలు కొనసాగిస్తోందని నాయకులు అన్నారు. భవిష్యత్తులోనూ గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. ఈశ్వరయ్య గౌడ్, ఎం. చెన్నయ్య గౌడ్, ఎస్. శ్రీనివాస్ గౌడ్, ఎం. బాలిశెట్టి గౌడ్, ఎం. వెంకటేష్ గౌడ్, ఎం. సతీష్ గౌడ్, ఎం. మల్లేష్ గౌడ్, ఎం. మహేందర్ గౌడ్, ఎం. శంకర్ గౌడ్, ఎస్. మహేందర్ గౌడ్ తదితర గీత కార్మిక సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చేవెళ్లలో వివాహిత మహిళ అదృశ్యం

-భార్య ఆచూకీ కోసం భర్త ఫిర్యాదు.. కేసు నమోదు చేసిన పోలీసులు

-ఆచూకీ తెలిసిన వారు సమాచారం అందించాలని పోలీసుల విజ్ఞప్తి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19(తెలంగాణ పత్రిక)

చేవెళ్ల గ్రామంలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న పుట్ట అలివేలమ్మ (20) అనే వివాహిత మహిళ అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. భార్య కనిపించడం లేదంటూ ఆమె భర్త పల్లె గోనల బాలరాజ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందిన ఫిర్యాదు వివరాల ప్రకారం.. బాలరాజ్, అలివేలమ్మకు సుమారు ఏడాది క్రితం వివాహం జరిగింది. అనంతరం పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన అలివేలమ్మను చేవెళ్లకు తీసుకువచ్చి నివాసం ఉంటున్నారు. అలివేలమ్మ చేవెళ్లలోని ఓ బుక్‌స్టోర్‌లో పనిచేస్తోంది. ఈ నెల 19వ తేదీ ఉదయం సుమారు 7 గంటలకు బాలరాజ్ కూలి పనులకు వెళ్లాడు. అదే రోజు ఉదయం 11 గంటల సమయంలో అతని అత్త వీరమ్మ ఫోన్ చేసి అలివేలమ్మ ఇంటి నుంచి ఓ బ్యాగ్ తీసుకొని వెళ్లిపోయినట్లు సమాచారం ఇచ్చింది. దీంతో ఇంటికి చేరుకున్న బాలరాజ్ భార్య కోసం వెతకగా ఆమె కనిపించలేదు. అలివేలమ్మ స్నేహితులు ఉంటున్న గదిని ఖాళీ చేసి వెళ్లిపోయారని, వారితో పాటు ఆమె కూడా వెళ్లినట్లు తెలిసిందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అలివేలమ్మ పనిచేస్తున్న బుక్‌స్టోర్ యజమానిని విచారించగా, గత రెండు రోజులుగా ఆమె విధులకు రావడం లేదని తెలిసింది. ఈ నెల 19వ తేదీ ఉదయం సుమారు 9 గంటలకు పాన్‌షాప్ వద్దకు వచ్చి, జడ వేసుకొని వస్తానని చెప్పి వెళ్లినట్లు సమాచారం లభించింది. బంధువులు, తెలిసినవారి వద్ద, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బాలరాజ్ పోలీసులను ఆశ్రయించాడు.



పుట్ట అలివేలమ్మ, వయస్సు 20 సంవత్సరాలు, ఎత్తు సుమారు 5 అడుగుల 3 అంగుళాలు, చామనఛాయ కలిగి ఉంటుంది. ఆమెకు తెలుగు భాష తెలుసు. అదృ శ్యమైన సమయ ంలో డ్రెస్ ధరించి ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

అదృశ్యమైన మహిళ వివరాలు

ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

అదృశ్యమైన పుట్ట అలివేలమ్మ ఆచూకీ తెలిసిన వారు, ఎక్కడైనా గుర్తించిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని చేవెళ్ల పోలీసులు విజ్ఞప్తి చేశారు. మహిళ ఆచూకీ గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

సిద్ధిపేటలో పశువుల దొంగల ముఠా పట్టివేత

-నలుగురు నిందితులు అరెస్ట్..

-20 మేకలు, గొర్రెలు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

-సీసీటీవీ ఆధారాలతో కేసును ఛేదించిన పోలీసులు

-పోలీసులను అభినందించిన సీపీ రష్మీ పెరుమాళ్

నంగునూరు, అక్టోబరు 19(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట పరిసర ప్రాంతాలలో పాటు రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా మేకలు, గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను చిన్నకోడూరు పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి తొమ్మిది మేకలు, 11 గొర్రెలు, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు.

ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన దొంగతనాలు

చిన్నకోడూరు మండలం సికింద్లాపూర్ గ్రామానికి చెందిన వరకొట్టు లింగం తనకు చెందిన ఆరు



గొర్రెలు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నమ్మదగిన సమాచారం, సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

పగలు రెక్కీ.. రాత్రి వేళల్లో చోరీలు

పోలీసుల విచారణలో మహమ్మద్ అబ్దుల్ రహమాన్ అలియాస్ ఎంసారపు శేఖర్, గొల్లెన రాజు, బొంతల రాజు, గండికోట వెంకటేశ్ అనే నలుగురు కలిసి పశువుల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. గ్రామాల శివార్లలోని మేకలు, గొర్రెల షెడ్లను లక్ష్యంగా చేసుకొని, పగటిపూట రెక్కీ నిర్వహించి రాత్రి వేళల్లో జీవాలను దొంగిలించే వారని పోలీసులు తెలిపారు. చోరీ చేసిన పశువులను కేశవపట్నం గ్రామంలోని ఓ షెడ్‌లో దాచే వారని సిద్ధిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి వెల్లడించారు.

నిందితుల రిమాండ్

నిందితుల నుంచి మొత్తం 20 జీవాలు, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నలుగురు నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

పోలీసు బృందానికి సీపీ అభినందనలు

ఈ కేసును వేగంగా ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్ధిపేట రూరల్ సీఐ సీహెచ్. విద్యాసాగర్, చిన్నకోడూరు ఎస్ఐ చంద్రమోహన్, పోలీసు సిబ్బంది తిరుపతి, పరశురాములు, సీసీఎస్ సిబ్బంది యాదగిరి, జగదీశ్ లను సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు.

స్వామి వివేకానంద కనకదుర్గమ్మ మంటపం వద్ద ముగ్గుల పోటీల సందడి

తెలంగాణ పత్రిక చారకొండ అక్టోబర్ 19

చారకొండ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కనకదుర్గమ్మ మంటపం వద్ద ఆదివారం ఆడపడుచులతో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో ఆడపడుచులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ సృజనాత్మకతను చాటుకున్నారు. అమ్మవారి చిత్రాలు, సాంప్రదాయ నమూనాలతో వేసిన ముగ్గులు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీల అనంతరం విజేతలను నిర్వాహకులు ప్రకటించి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.3016, రెండో బహుమతిగా రూ.2016, మూడో బహుమతిగా రూ.1016 నగదును అందజేశారు. గెలుపొందిన ఆడపడుచులకు నగదుతో పాటు ప్రత్యేక బహుమతులు అందించారు. అంతేకాకుండా ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క ఆడపడుచుకు చీరలను గిఫ్టగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న కళను వెలికితీసేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. భక్తితో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ సభ్యులు, ఆడపడుచులు, భక్తులు,



గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి ,అక్టోబర్ 19 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదివారం పలు ప్రాంతాల్లో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుభాష్ రోడ్డులో శాప్తి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడ నిర్వహించిన బతుకమ్మ ఆటపాటలు, దాండియా నృత్య కార్యక్రమాలను తిలకించారు. మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొంటూ సంప్రదాయ పండుగలను ఘనంగా నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తూ సామాజిక సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని తెలిపారు.

జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఓదెల్ కుమార్ ఎంపిక



కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 19


జాతీయస్థాయి వరల్డ్ సి ప్రిన్సిపాల్ సమ్మేటివ్ అవార్డు 20 26 కు కరీంనగర్ జిల్లా చిగురుమామిళ్ల మండలం ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు బి ఓదెలు కుమార్ ఎంపికయ్యాడు. 29 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో తాను చేసిన సేవకు గుర్తింపుగా అవార్డును అందించనున్నామని నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణతో పాటు సైన్స్ ప్రయోగ దీపికలు, ఉపాధ్యాయుల దీపికలు, వర్క్ బుక్స్, టీవీలో పాఠ్యాంశ బోధనలను విద్యార్థులకు నిత్యజీవితం లో అన్వయించే విధంగా సైన్స్ పాఠాలను బోధించినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 25వ తేదీన న్యూ ఢిల్లీలోని లోతు మార్క్ లోని కన్వెన్షన్ హాల్లో ఈ అవార్డును ఆయనకు ప్రధానం చేయనున్నారు. ఈ సందర్భంగా ఓదెల్ కుమార్ ను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, సెక్టోరియల్ అధికారులు అశోక రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, డి సి ఈ బి కార్యదర్శి భగవంతయ్య, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, చిగురుమామిడి మండలం ఎంఈఓ సిహెచ్ జయప్రద, తదితరులు అభినందించారు.


మూఢనమ్మకాల అడ్డాగా ఓదెల రైస్ మిల్లు ప్రాంతం!

-నడిరోడ్డుపై కోడి, కొబ్బరికాయ, కోడిగుడ్డు. బియ్యం

-బొగ్గు తదితర వస్తువులతో కూడిన. ఎర్రగుడ్డతో కలకలం!

-భయాందోళనలో ప్రజలు





తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 19

ఓదెల: ఓదెల రైస్ మిల్లు ప్రాంతంలో ఆదివారం రాత్రి నడిరోడ్డుపై కోడి, కొబ్బరికాయ, కోడిగుడ్డు పచ్చ ముద్దా ఎర్ర ముద్ద నల్లటి వస్తువులు బియ్యం, పసుపు, కుంకుమతో పాటు ఎర్రగుడ్డను ఉంచడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనతో ఆదివారం సద్దుల బతుకమ్మ సందర్భంగా అటుగా వెళ్లే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నిత్యం రాకపోకలు సాగించే రహదారిపై ఇలాంటి చర్యలకు పాల్పడటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూఢనమ్మకాల పేరుతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించే చర్యలకు అడ్డుకట్ట వేయాలని, రహదారులపై ఇలాంటి వస్తువులు ఉంచే వారిని గుర్తించి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న సమాజంలో ఇలాంటి మూఢనమ్మకాలకు తావివ్వకుండా ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అని ప్రజలు కోరుతున్నారు

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

పారా మెడికల్ కోర్సు దరఖాస్తులు ఆహ్వానం

-ప్రభుత్వ వైద్య కళాశాల, మెదక్ డాక్టర్ నితిన్ కుమార్ కాబ్రా

మెదక్ జిల్లాప్రతినిది తెలంగాణ పత్రిక 19 అక్టోబర్



అదనపు డిప్యూటీ మెడికల్ ఇంజనీర్/ ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల, మెదక్ డాక్టర్ నితిన్ కుమార్ కాబ్రా ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలలో అలైడ్ హెల్త్ (పారామెడికల్) కోర్సు డిప్లొమాలో 2026-2027 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కొరకు 2026-2027 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అర్హులైన విద్యార్థుల నుండి పారామెడికల్ రెండేళ్ల కోర్సులలో (డిప్లొమా ఇన్ ల్యాబ్ టెక్నీషియన్, ణమీూ మరియు డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నీషియన్, ణూూచీూ) ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.. ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థులు మెదక్ లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చు. ఈ కోర్సులకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం, www.tgpmb.telangana.gov.in వెబ్ సైట్ ను, ఇతర వివరాలకు ఈ నెంబర్కు 96669353777) సంప్రదించాలన్నారు.

ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 19 అక్టోబర్



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఉపసభాపతి ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రతి ఒక్కరినీ సన్మార్గంలో నడిపించే స్ఫూర్తిని అందిస్తుందని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకున్న ప్రజలంతా విజయదశమిని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను ఐకమత్యంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.జగన్మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో విజయాలు, ఆనందాలు వెల్లివిరియాలని కోరారు. దుర్గామాత దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు.

ఇల్లంతకుంట శ్రీ గంగాధర క్షేత్రంలో ఘనంగా మహా చండీ హోమం

- కాళికామాత అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

ఇల్లంతకుంట, అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గంగాధర క్షేత్రంలో సోమవారం మహా చండీ హోమం వైభవంగా జరిగింది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేద పండితులు వేద మంత్రాల మధ్య మహా చండీ హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. హోమం అనంతరం అమ్మవారికి కాళికామాత అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.కాళికామాత రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించు కునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి హోమం కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

చెట్టును ఢీకొన్న బైక్.. ఇద్దరు యువకులు మృతి

తెలంగాణ పత్రిక, శామీర్‌పేట (అక్టోబర్ 19):



ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొనడంతో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం ఆదివారం రాత్రి జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఝార్ఖండ్‌కు చెందిన కాస్మోస్ (26), సుమిత్ (29) ద్విచక్ర వాహనంపై అలియాబాద్ చౌరస్తా నుంచి గ్రామం వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు.ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ గురువయ్య తెలిపారు.



సింగరేణి అధికారులకు దసరా కానుక

-అధికారుల విజ్ఞప్తిని నెరవేర్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 19

కోలిండియా తరహా వేతనాల పెంపునకు సింగరేణి ఉత్తర్వులు జారీ ఎగ్జిక్యూటివ్ క్యాడర్--1 నుంచి 7 వరకు సుమారు 1,800 మందికి ప్రయోజనం సెప్టెంబర్ 25 వ తేదీ నుంచి ఆర్థిక ప్రయోజనాలు వర్తింపు?సింగరేణి అధికారుల చిరకాల విజ్ఞప్తిపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ నెరవేరింది. కోలిండియా తరహా వేతనాలను అమలు చేస్తూ సింగరేణి యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ఎగ్జిక్యూటివ్ క్యాడర్--1 నుంచి ఎగ్జిక్యూటివ్ క్యాడర్--7 వరకు ఉన్న సుమారు 1,800 మంది అధికారులకు ప్రయోజనం చేకూరనుంది. సవరించిన బేసిక్ వేతనాలు 2017 జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయి. అయితే, ఆర్థిక ప్రయోజనాలు సింగరేణి బోర్డు ఆమోదం తెలిపిన సెప్టెంబర్ 25, 2026 నుంచి వర్తిస్తాయి. ఈ పెరిగిన వేతనాలను అక్టోబరు నెల జీతాల నుంచి చెల్లించనున్నారు. సవరించిన వేతనాల అమలుకు సంబంధించి సంస్థ డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పోట్రు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

కొత్త వేతనాల ప్రకారం అధికారుల బేసిక్ వేతనాలు ఇలా ఉంటాయి:

క్యాడర్	పాత బేసిక్	కొత్త బేసిక్ వేతనం
E-1	రూ.40,000	రూ.60,000
E-2	రూ.50,000	రూ.70,000
E-3	రూ.60,000	రూ.80,000
E-4	రూ.70,000	రూ.90,000
E-5	రూ.80,000	రూ.1,00,000
E-6	రూ.90,000	రూ.1,20,000
E-7	రూ.1,00,000	రూ.1,20,000



కోలిండియాలో వేతన అసమానతల నేపథ్యంలో, మహారత్న సంస్థల వేతన విధానాన్ని తమకు అమలు చేయాలని కోలిండియా అధికారులు కోరారు. ఆ ప్రతిపాదనకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, కోలిండియా యాజమాన్యం ఆమోదం తెలిపాయి. అదే విధానాన్ని సింగరేణిలోనూ అమలు చేయాలని సంస్థ అధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిపై స్పందించిన భట్టి విక్రమార్క దసరాలోపు అధికారులకు శుభవార్త అందేలా చర్యలు తీసుకోవాలని ఈ ఏడాది జులైలో సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. అనంతరం ఈ అంశంపై సింగరేణి యాజమాన్యం కమిటీని ఏర్పాటు చేసి, దాని నివేదిక ఆధారంగా బోర్డు ఆమోదంతో వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకున్నారు. తమ



విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, ఇచ్చిన హామీని నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు సింగరేణి అధికారుల సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ఇంధన అవసరాల కోసం మరింత అంకితభావంతో బొగ్గు ఉత్పత్తి చేసి, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాముల వుతామని పేర్కొన్నారు. ఇటీవలే కార్మికులకు 596 కోట్ల బోనస్ ఇటీవలే దసరా సందర్భంగా సింగరేణిలోని దాదాపు 39 వేల మంది కార్మికులకు, ఉద్యోగులకు ప్రజా ప్రభుత్వం తీపి కబురుగా 596 కోట్ల రూపాయల బోనస్ అందించిన విషయం తెలిసిందే. అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి లోని కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించి వారికి రూ.5,500 చొప్పున బోనస్ ను ప్రకటించారు. తాజాగా అధికారులకు వేతన సవరణపై ఉత్తర్వులు వెలువడటం విశేషం.

జిల్లాలో పనిచేయుచున్న ఉద్యోగులు ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 19

హిందువుల ముఖ్యమైన పండుగ, ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి(దసరా)ను భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగని, జిల్లాలోని గిరిజనులకు విద్యార్థినీ విద్యార్థులకు, సేవలందిస్తున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు, సిబ్బందికి అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. హిందూ సాంప్రదాయ ప్రకారం భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో ఇంటిల్లిపాది జరుపుకునే పండుగ దసర అని, తొమ్మిది రోజులపాటు దుర్గాదేవిని వివిధ రకాల



శక్తి రూపాలతో అలంకరణ చేసి పూజలు చేస్తారని, పదవరోజు కుటుంబం అంతా కలిసి ఆనందంగా దసరా పండుగ జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ పల్లెల్లోని పెద్దలు చెప్పిన చరిత్ర ప్రకారం రాముడు రావణునిపై గెలిచిన సందర్భమే కాక, పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసుకున్న రోజు అని, ఈ సందర్భంగా రావణ వద, జమ్మి ఆకుల పూజ చేయడం రివాజు అని, జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి విజయాన్ని పొందిన సందర్భంగా పదో రోజు ప్రజలంతా సంతోషంతో దసరా పండుగ జరుపుకుంటారని ఆయన అన్నారు. జిల్లాలోని కుటుంబాలు చాలా ఘనంగా సంతోషంగా పండుగ జరుపుకోవాలని, అలాగే ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుతూ మరి ఒకసారి అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143